

# చదువుకుందాం రండి "ఉల్లాస్"మ్‌గా..

జిల్లా వ్యాప్తంగా నేడు శిక్షణ కార్యక్రమాలు

వయోజన విద్య, విద్యాశాఖ, సెర్ప్‌ల ఆధ్వర్యంలో సమన్వయ సేవలు

2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 25, ఆగష్టు 2025 16 పేజీలు



# మన్యంపై ఫీవర్.. పంజా

2 లో..

కరకగూడెం,ప్రభాతవార్త : మన్యం ప్రాంతంపై ఫీవర్ పంజా విసురుతోంది. నెల రోజులుగా కరకగూడెం మండలంలోని పలు గ్రామాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇంటికి ఒక్కరిద్దరూ చొప్పున డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా వైరల్ జ్వరాలతో మంచం పడుతున్నారు. కొందరు మెరుగైన వైద్యం కోసం పట్టణాలకు పరుగులు తీస్తుండగా ,మరికొందరు స్థానిక ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. వైద్య ఖర్చులకు కనీస స్తోమత లేని వారు దేవుడిపై భారం వేసి కాలం వెళ్లదీస్తున్నారు. అనధికారికంగా లెక్కల ప్రకారం ప్రతిరోజు మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ కేసులు పదుల సంఖ్య లో నమోదు అవుతున్నట్లు తెలుస్తుంది.

ముఖ్యంగా మండల కేంద్రంలో ఈ కేసులో అధికంగా కనిపిస్తున్నట్లు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వద్ద నమోదు అవుతున్న ఓ పి రికార్డులు చెపుతున్నాయి ప్రతి వీధిలో ప్రతి ఇంట్లో బాధితులు కనిపిస్తున్నారు. మండలంలో ఇంతలా జ్వరాలు విజృంభిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ ఏమాత్రం పట్టించుకోవడంలేదని స్థానికుల ఆరోపిస్తున్నారు.జ్వరాలు ఉన్నచోట ఒక వైద్య శిబిరం పెట్టలేదని స్థానికులు విమర్శిస్తున్నారుమండలవ్యాప్తంగా ఉన్న

వణికిస్తున్న డెంగ్యూ

విజృంభిస్తున్న టైఫాయిడ్, మలేరియా

రోజు వారిగా పెరుగుతున్న ఓ పి కేసులు

పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు






2 లో..

# రాజకీయాలకు అతీతంగా.. సంక్షేమ పథకాలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

57వ డివిజన్‌లో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి

ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 24 ప్రభాతవార్త

రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం నగరంలోని 57వ డివిజన్ రమణ గుట్ట ప్రాంతంలో 2 కోట్ల 36 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. 57వ డివిజన్ ప్రాంతంలో పేదలు ఎక్కువ ఉన్నారని స్థానిక నాయకులు కోరగా ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను అధికంగా ఇక్కడ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో 2000 ఇండ్లు మంజూరు చేస్తే కేవలం 57వ డివిజన్ పరిధిలో 200 పైగా ఇందిరమ్మ



- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన
- సంరక్షణ కేంద్రానికి మైనర్ బాలిక తరలింపు

2 లో..

# దారుణం

వలస ఆదివాసీ గిరిజన మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం...?

# భట్టి సంకల్పానికి గుత్తేదారుల తూట్లు

అవినీతి అంతా... అధికారుల కనసన్నలోనే

మామూలు మత్తులో నాణ్యత మరిచిన అధికారులు...

కట్టిన వారం లోనే పగుళ్లుచెరువు మట్టి తోనే రహదారి నిర్మాణం

చింతకాని, ప్రభాతవార్త

ఆగస్టు 24 కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులతో మండల ప్రజల అవసరాల మేరకు రహదారులను నిర్మాణం చేపట్టి గ్రామాలకు



2వ పేజీలో...

# రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అమలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సాధ్యం ఉన్నంత వరకు కృషి చేస్తామని అన్నారు. రాజకీయాలకతీతంగా నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా చూడాలని, డివిజన్ లో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, ఒకసారి చేసిన అభివృద్ధి పని పది కాలాల పాటు నిలిచి పోవాలని అన్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మీ ృ షాదీ ముబారక్ చెక్కులు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను పేదల ఇంటి వద్దకు వెళ్లి అందించాలని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల సంపూర్ణ సహకారం అందించాలని, ఇండోర్ పట్టణంలో చేపట్టి నా పారిశుధ్య పనులను ఖమ్మం నగరంలో అమలు చేయనున్నట్లు మేయర్ డివిజన ప్రజలకు సూచించారు. పేదల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి తుమ్మల కృషి ఫలితంగా 230 మంది లబ్ధిదారులకు 57వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా, రేషన్ కార్డులను జారీ చేశామని అన్నారు. మంత్రి తుమ్మల కృషి మరవలేనిది: కార్పొరేటర్ రఫిత బేగం ముస్తఫా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 57వ డివిజన్ లో ఎక్కువ మంది కూలి పని చేసే పేదవాళ్లు ఉన్నారని గుర్తించి మంత్రి 57వ డివిజన్ కు కు 230 ఇందిరమ్మ ఇల్లు చేయడం పట్ల స్థానిక కార్పొరేటర్ రఫిత బేగం ముస్తఫా ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలనిఅనంతరం మంత్రి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణా లాల్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మె పాల్గొన్నారు లీ బాలసాని లక్ష్మీ నారాయణ, 57వ డివిజన్ వార్డ్ ఆఫీసర్ సందీప్ ,డివిజన్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, పరశురాం, కాంట్రాక్టర్ లక్ష మ్రణ్, స్టాలిన్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## దారుణం

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 24 – ప్రభాతవార్త:**

ఊరూ... పేరు... ఎక్కడికెళ్లాలి... ఎలా వెళ్లాలో కూడా పూర్తిగా తెలియని అమాయకురాలు... ఎవరైనా సాయం చేస్తారని అనుకుంది... తమ బంధువుల ఇంటికి వెళ్లాలి... ఎవరైనా తనకు సాయం చేస్తారనుకొని అందరూ మంచివారే ఉంటారు... అందరూ మనకు సాయం చేసే వాళ్లు ఉంటారు.. నిస్వార్థంగా ఆలోచిస్తారని అనుకుందో ఏమో తెలియదు కానీ... ఆటో డ్రైవర్‌ను నమ్మిన ఆ మైనర్ బాలిక మోసపోయింది... ఆదివాసీ మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం జరిగిన సంఘటన మూడు రోజుల తర్వాత ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా డోర్నపాల్ సమీపంలోని బోదగూడెం గ్రామానికి చెందిన 17 సంవత్సరాల మైనర్ బాలిక బోదగూడెం నుంచి కుంటకు బస్సులో రాగా అక్కడ నుంచి శుక్రవాసం సాయంత్రం ఏపీలోని ఏడుగురాళ్లపల్లి సమీపంలో గొల్లగుప్పలో ఉన్న తన పిన్ని ఇంటికి వచ్చింది. తర్వాత తిరుగు ప్రయాణంలో కుంట వద్ద ఆటో ఎక్కింది. ఏడుగురాళ్లపల్లి సమీపంలోని గొల్లగుప్ప క్రాస్‌రోడ్‌లో దింపాలని అక్కడ మా వాళ్లు ఎవరైనా ఉంటారని అక్కడి నుంచి గొల్లగుప్పకు వెళ్తానని బాలిక చెప్పి ఆటో ఎక్కింది. ఈ క్రమంలో ఆటో డ్రైవర్లు మార్గమధ్యలో మైనర్ బాలికకు ఆటో డ్రైవర్లు కొంత దూరం అడవిలోకి తీసుకెళ్లి తనను మద్యం సేవించాలని బలవంతం చేయగా తాను తాగనని నిరాకరించడంతో వారు చేతులు, కాళ్లు పట్టుకొని బలవంతంగా తాగించారని, అప్పుడు తాను మత్తులోకి జారుకున్నానని, తనకు తర్వాత ఏం జరిగిందో కూడా గుర్తు లేదని సదరు బాలిక తెలిపింది. ఆ తర్వాత తాను పెద్దమ్మతల్లి గుడి వద్దకు ఎలా వచ్చిందో కూడా గుర్తు లేదని చెప్తుంది. శుక్రవారం రాత్రి సంఘటన జరిగిన తర్వాత పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయం ముందు డివైడర్‌లో నీరసంగా ఉన్న బాలికను చూసి రాత్రి సమయంలో విధులు నిర్వహించే వాచ్‌మెన్ గమనించి ఆమెను ఆలయ ఆవరణలోకి తీసుకొచ్చి అక్కడ ఆశ్రయం కల్పించారు. శనివారం ఉదయం ఆమె ఒంటిపై ఉన్న గాయాలు, చిరిగిన దుస్తులను చూసి వెంటనే ఇంటికెళ్లి తన కుమార్తె దుస్తులు తీసుకొచ్చి ఉదయం పారిశుధ్య పనులు చేయడానికి వచ్చిన మహిళలతో ఆమెకు దుస్తులు మార్పించారు. అక్కడి మహిళలు ఆమెను అడుగగా తనకు జరిగిన సంగతిని తెలుపుతుంది. దీంతో శనివారం మధ్యాహ్నం పాల్వంచ ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి చికిత్స అందించారు. ఆమె తీరును చూసి చైల్డ్ కేర్ సెంటర్‌కు ఫోన్ చేయగా అక్కడి నుంచి సఖి సెంటర్‌కు పంపించారు. సదరు బాలిక తాను ఎక్కడి నుంచి వచ్చింది... ఎక్కడికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఏం జరిగిందో విషయాలను చెప్తుంది కానీ.. తనపై జరిగిన అఘాయిత్యం తనకు గుర్తు లేదని, తనను బలవంతంగా మద్యం తాగించారని, ఆ తర్వాత తనకు ఏం జరిగిందో తెలియని, కళ్లు తెరిచి చూసే సరికి ఇక్కడ ఉన్నానని చెప్తుంది. దీనిపై పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయమై పాల్వంచ డీఎస్పీని వివరణ కోరగా... మెడికల్ టెస్టు చేసిన తర్వాత ఏదైనా కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## భట్టి సంకల్పానికి గుత్తేదారుల తూట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**





రవాణా సౌకర్యాలు మెరుగు పరిచి అభివృద్ధి చేయాలన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంకల్పానికి గుత్తేదారులు తూట్లు పొడుస్తున్నారు. ,అధికారులు గుత్తేదారులు కుమ్మక్కై తిలాపాపం తలాపిడికెడు అనే నానుడుని నిజం చేస్తూ ప్రజా ప్రయోజనాల కోసం వెచ్చించాల్సిన ప్రభుత్వ నిధులతో తడితే కూలిపోయే నిర్మాణాలు పూర్తి చేసి జేబులు నింపుకుంటున్నారు. నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి నిర్మాణ పనులు దక్కించుకున్న గుత్తేదారులకు అధికారులు అండగా ఉంది కాసులకోసం కక్కుర్తి పడి కల్లుండి కళ్ళు లేని కబోధుల వ్యవహరిస్తున్నారు. మండల పరిధి లోని తిరుమలాపురం ఆర్ అండ్ బి నుంచి తుమ్మలమ్మ చెరువు చెరువు మీదుగా చింతకాని వరకు రోడ్డు నిర్మాణం కొరకు పంచాయతీరాజ్ నుంచి ఐదు కోట్ల 40 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. గ్రావెల్ రోడ్డు నిర్మాణం కోసం మంజూరైన నిధుల వినియోగం నాణ్యమైన నిర్దేశించిన పరిమాణం మేరకు మెటీరియల్ వాడక పోవటం వలన భారీఎత్తున నిధుల దుర్వానియోగానికి అధికారులు, గుత్తేదారులు పాల్పడినట్లు బలమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను పాటించకుండా నాసిరకం చెరువు మట్టి తో రోడ్డును నిర్మించడం మూలంగా రోడ్డు నాణ్యత మూణ్నాళ్ల ముచ్చటగా అయ్యిందని గ్రామస్తులు మండి పడుతున్నారు గ్రావెల్ కు బదులు ఎటువంటి అనుమతులు లేకుండా తుమ్మలమ్మ చెరువును విచ్చలవిడిగా తవ్వేసి అదే మట్టితో రోడ్డు నిర్మాణం చేసినప్పటికీ అధికారులు బిల్లులు సిద్ధం చేసేసారు. ఆర్ అండ్ బి,పి ఆర్ , క్వాలిటీ కంట్రోల్ శాఖ ల పర్యవేక్షణ లో నిర్మాణం జరిగిన ఈ రహదారిలో కల్వర్టుల నిర్మాణం గాలికి వదిలి చెరువుమట్టి ఉచితంగా దొరికింది కదా అని అడ్డగోలుగా రోడ్డు వేసేసి నప్పటికి కనీస పరిశీలన లేకుండా బిల్లులు ఇచ్చేసారని జగన్నాధపురం ,నాగులువంచ చింతకాని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లోపభూయిష్టంగా రూ 5.40 కోట్ల నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణం పై ఉన్నత స్థాయి విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## మన్యంపై ఫివర్ పంజా

**(మొదటి పేజీ తరువాయి..)**

16 పంచాయతీల లోను పరిస్థితి నెలకొంది. జ్వర పీడితులు మెరుగైన వైద్యం కోసం మణుగూరు,భద్రాచలం ప్రైవేట్ వైద్యశాలలకు పరుగెడుతున్నారు.డబ్బు లేకపోయినా అప్పులు చేసి మరి వైద్యానికి ఖర్చు చేస్తున్నారు.

– వైద్య శిబిరాలుఏర్పాటు చేయండి...

మన్యం ప్రాంతం అయిన కరకగూడెం మండలం లో వైరల్ ఫీవర్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు

## చదువుకుందా రండి “ఉల్లాస్”మ్‌గా..

**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త:**




గ్రామాల్లో ఉన్న నిరక్షరాశ్యులను అక్షరాక్షలుగా తీర్చిదిద్దేందుకు నవభారతసాక్షరతా కార్యక్రమంలో భాగంగా మూడు శాఖల సమన్వయ సహకారంతో ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో మొదటి దశ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలాల్లో నేడు నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు సిద్ధం చేశారు. సెర్ఫ్ శాఖలోని విఓఎలతో ఇటీవల కాలంలో అన్ని గ్రామాల్లో నిరక్షరాశ్యులకు సంబంధించి సర్వే నిర్వహించారు. వీరిని అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు గ్రామాల్లో 10వ తరగతి, ఇంటర్ అంతకన్న ఎక్కువ విద్యార్హతలు చదువుకున్న వారిని విద్యా వాలంటీర్లుగా గుర్తించి ప్రతి పదిమంది నిరక్షరాశ్యులను అక్షరాశులుగా తీర్చేందుకు ఒక వాలంటీర్లను కేటాయిస్తారు. ఇందులో భాగంగా చదువుకుందాం రండి. చదువు నేర్పుదాం పదండి.. అనే నినా దంతో సాగే ఈ ఉల్లాస్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన 38,110 మంది నిరక్షరాశ్యులను అక్షరాశ్యులుగా మార్చేందుకు 3810 మంది వాలంటీర్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకు గాను మొదట విడుదల అన్ని మండలాల్లో ప్రతి పంచాయతీకి ఒక ఉపాధ్యాయుడు ఒక విఓఎ ను ఎంపిక చేసి నేటి శిక్షణాకార్యక్రమానికి పంపవలసి ఉంటుంది రెండో విడతగా ఎంపిక చేసిన వాలంటీర్లకు గామ స్థాయి విఓఏలకు ఈనెల 28వ తేదీ గ్రామస్థాయిలో శిక్షణ నిర్వహించబడుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగాజరిగే ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వరావుపేట మండలంలోని గుర్తించబడిన 2,700మంది నిరక్షరాశ్యులను అక్షరాశ్యులుగా తీర్చిదిద్దెందుకు 270 మంది విద్యవాలంటీర్లు గుర్తించారు. వీరికి ఈనెల 28వ తేదీన పంచాయతీ హెడ్‌క్వార్టర్లు లోని పాఠశాలలోఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందనిమండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు పేర్కొన్నారు.

## సబ్ జైలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**నర్సంపేట,ఆగస్టు 24, ప్రభాతవార్త**

నర్సంపేట మహిళా సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న పెండ్యాల సుచరిత చావుకు కారణమైన సబ్ జైలర్ పై చట్టపరమైన చర్యలు పెండ్యాల సుచరిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే 50 లక్షల రూపాయల నష్టపరిహారం మరియు ఆ కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బహుజన్ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా బహుజన్ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య వ్యవస్థాపక సముక్త ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతి సబ్ జైల్లో ఖైదీల పరిరక్షణకు ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వెంటనే తగిన చర్యలు తీసుకొని ఖైదీల ఆరోగ్యాన్ని ప్రతిరోజు పరీక్షించి సరైన వైద్యం అందించేందుకు గాను ప్రతి సభ్యుల్లో ప్రభుత్వ వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని నర్సంపేట సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి చెందిన ఇలాంటి సంఘటనలు మరొక్కసారి జరగకుండా జైలు శాఖ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రతి జైల్లో ఖైదీలకు ఆరోగ్యవంతమైన భోజనము నిరంతరం వైద్య పరివేక్షణ జరగాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వ వెంటనే ప్రత్యేకమైన చర్యలు చేపట్టి రిమాండ్ ఖైదీ పెండల సుచరిత మృతికి కారకులైన సబ్ జైలు అధికారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి ఆ కుటుంబానికి నష్టపరిహారం తో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని లేనియెడల బహుజన్ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని ఒక ప్రకటనలో తెలిపారు.

# చిన్నబజార్‌లోని సెల్‌ఫోన్ షాప్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 24 - ప్రభాతవార్త:*

ఉదయం నుంచి రాత్రి 9.30 గంటల వరకు షాపు నిర్వహించుకొని పనులు ముగించుకొని షట్టర్ క్లోజ్ చేసి ఇంటికెళ్లిపోచారు. అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 3 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి... ఎక్కడో కాలిపోయిన వాసన వస్తుందంటూ అక్కడ ఉన్న నివాసాల వారంతా ఉలిక్కిపడ్డారు. బయటికి పరుగులు తీసి చూడగా అసలు విషయం అర్థమైంది. కొత్తగూడెంలోని చిన్న బజార్‌లో దుర్గాభవాని సెల్‌ఫోన్, వాచ్ షాప్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.



శనివారం అర్ధరాత్రి మూడు గంటల సేమయంలో చోటు చేసుకుంది. ఆ సమయంలో పెట్రోలింగ్‌లో ఉన్న ఎస్సై ప్రవీణ్‌కుమార్ షాపులో నుంచి పొగ రావడాన్ని గమనించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అనందించారు. బ్లూకోల్ట్



పోలీసులను అప్రమత్తం చేశారు. సకాలంలో మంటలను అదుపు చేయడంతో ఎటువంటి ఆస్టినష్టంజరగలేదు. సకాలంలో స్పందించి మంటలు అదుపులోకి తెచ్చిన ఎస్సై, ఫైర్ సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందించారు.

# భార్యపై మారణాయుధంతో దాడి చేసిన భర్త..!

**తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి బాధితురాలు!**
**హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన స్థానికులు!!**
**సంఘటన స్థలానికి చేరుకునీ విచారణ నిర్వహించిన ఎస్సై లక్ష్మీ భార్గవి**

*(మధిర !!ప్రభాతవార్త)*

కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై ఆగ్రహానికి గురైన భర్త మారణాయుధంతో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండల పరిధిలోని మాటూరు గ్రామం బీసీ కాలనీలో జరిగింది. శనివారం అర్ధరాత్రి జరిగినట్లుగా తెలుస్తున్న ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిల్లసూర్యనారాయణ ప్రైవేట్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవన సాగిస్తున్నారు. అరకొర ఆర్థిక సమస్యలు కుటుంబ భారంతో భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్థలు నేపథ్యంలో శనివారం డ్రైవర్ విధులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన భర్త సూర్యనారాయణ(32) భార్య సాయి నాగలక్ష్మి ౖ(26) తో చిన్న సమస్యపై ఘర్షణపడ్డారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి



గురైన సూర్యనారాయణ అందుబాటులో ఉన్న మారణాయుదంగా ఉన్నట్లుగా గుర్తించిన వస్తువుతో భార్యపై దాడికి దిగినట్లు, ఈ దాడిలో నాగలక్ష్మి ౖ మెడపై బలమైన ఘాట్లు పడి రక్తస్రావం కావడంతో బాధితురాలు కేకలు వేసుకుంటూ ఇంట్లో నుండి రోడ్డుపైకి వచ్చి కింద పడిపోవ దంతో బయటికి వచ్చిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. నాగలక్ష్మి ౖ మెడపై బలమైన గాయం తో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటన జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న




మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ ౖ భార్గవి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. స్థానికులతో ఆదివారం ఉదయం మరోసారి పరిశీలన సందర్భంగా విచారణ నిర్వహించిన ఆమె నిందితునిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సూర్యనారాయణ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉండగా ప్రస్తుతం నాగలక్ష్మి ౖ గర్భవతిగా ఉన్నట్లు సమాచారం. బాధితురాలు అమాయకురాలు గా అణుకువగా ఉంటుందని, సూర్యనారాయణ ఆమెపై గతంలో కూడా దాడి చేసి కొట్టినట్లు నమోదైన కేసు పోలీస్ రికార్డుల్లో ఉన్నట్లు ఈ సంఘటన అనంతరం గ్రామంలో పలు విధాలుగా చర్చించుకోవడం గమనార్హం.

# ఆయిల్ పామ్ సాగుతో ఆర్థిక లాభాలు ఎన్నో...

**ప్రభుత్వం నుంచి సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలి**
**మొక్కల సక్రమ నిర్వహణతో ముప్పై ఏండ్లపాటు ఆదాయం**
**మార్కెటింగ్, కోతులు, కూలీల ఇబ్బందులు లేవు**
**ఆయిల్ ఫామ్ పంట సాగుకు ఆసక్తి చూపుతున్న జిల్లా రైతులు**

*సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవా*

మ్రార్కెటింగ్, కోతులు, కూలీల ఇబ్బందులు లేని ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం జిల్లాలో క్రమంగా పెరుగుతున్నది. పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీలు, మద్దతు అందిస్తూ భరోసా ఇస్తున్నది. అంతర పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతున్నది. జిల్లాలోని పలు మండలాల్లో పంట చేతికి రావడంతో రైతుల్లో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతున్నది. దేశంపై దిగుమతుల భారం తగ్గి.. నూనె గింజల సాగులో స్వయం సమృద్ధి సాకారమవుతున్నది. ప్రపంచంలో అత్యధిక దిగుబడిని ఇచ్చే నూనె గింజల పంటలో ఆయిల్ పామ్ పంట ఒకటి. మన దేశంలో వంటలో ఉపయోగించే నూనెలో పామ్ ఆయిల్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఇంతగా డిమాండ్ ఉన్నా మన దేశంలో పామ్ ఆయిల్ సాగు బాగా తక్కువ ఉంది. దీంతో మలేషియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. దేశం ముడి చమురు (పెట్రోల్, డీజిల్) తర్వాత ఎక్కువగా పామ్ ఆయిల్ (ఆయిల్



పామ్ చెట్ల నుంచి వచ్చిన గెలలతో తీసిన ఆయిల్)ని దిగుమతి చేసుకుంటుంది. వంట నూనెలో దీని వాటా ఎక్కువగానే ఉంటుంది. గత 100 ఏండ్ల నుంచి దేశం వంట నూనె డిమాండ్‌లో దిగుమతి భారీగానే చేసుకుంటూనే ఉంది.

### 4వ సంవత్సరం నుంచి దిగుబడి...

ఆయిల్ పామ్ సాగు మొదలు పెట్టిన 4వ సంవత్సరం నుంచి దిగుబడి వస్తుంది. 4 నుంచి 6వ సంవత్సరం వరకు 5 నుంచి 7 టన్నులు దిగుబడి, 7వ సంవత్సరం నుంచి 10నుంచి 15 టన్నులు దిగుబడి వస్తుంది. ప్రీయునిక్ కంపెనీ వారు పంట గెలలు కొనుగోలు చేస్తారు. రైతులకు తోడ్పాటుగా మొక్కలు, డ్రిప్ మీద సబ్సిడీపై అందిస్తున్నాయి. ఆయిల్ పామ్ పంట సాగు నిర్వహణ చాలా సులువు. చీడ, పీడల, కోతులు, ఇతర అటవీ జంతువుల బెడద ఉండదు. ఒక ఎకరం నుంచి ఎన్ని ఎకరాల్లో అయినా సాగు చేసే వారికి సబ్సిడీ అందుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్ పరికరాలకు 100 శాతం సబ్సిడీ, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ, ఓసీలకు చెందిన రైతులకు 80 శాతం సబ్సిడీ అందజేయనున్నారు. ఎకరం విస్తీర్ణంలో 50 మొక్కలు నాటుతారు. ఒక్కో మొక్క విలువ మార్కెట్లో రూ.200 ఉండగా, రైతులందరికీ 90 శాతం సబ్సిడీ వర్తింపజేస్తూ కేవలం రూ.20కే అందజేస్తారు. మొక్కలు, డ్రిప్, ఇతర సహాయం అన్ని కలిపి ఒక ఎకరానికి ప్రభుత్వం రూ. 52 వేల వరకు సబ్సిడీ నాలుగు ఏండ్లపాటు అందజేస్తుంది. అంతర పంటలతో అదనపు ఆదాయం..

ఆయిల్ పామ్ పంట దిగుబడి మూడో ఏడాది గడిచిన తరువాత మొదలు అవుతుంది. రైతులకు ఆయిల్ పామ్ లో అంతర్ పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుంది. వరి, చెరుకు మినహా అన్ని కూరగాయలు, ఇతర మొక్కలు సాగు చేసుకోవచ్చు.

మూడు కోతల్లో కలిపి మూడువేల కిలోల వరకు వరకు దిగుబడి వచ్చి , దాదాపు రూ. 50 వేలకు పైగా ఆదాయం సమకూరింది. నాలుగో సంవత్సరం నుంచి ప్రతి నెలా ఆదాయం 30 ఏండ్లపాటు ఆదాయం వస్తుంది. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని, యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలి. ఆర్థికంగా లాభం పొందాలి.

## నేరాలు-దారుణాలు

# పేటలో వివాహిత అనుమానస్పద మృతి

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట పట్టణంలో ఓ వివాహిత అనుమానస్పద స్థితిలో మృతిచెందిన సంఘటనఆదివారం చోటు చేసుకుంది. మహిళ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీస్‌లుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని కోనేటిబజార్‌లో నివాసం ఉంటున్న పూల లక్ష్మి ౖప్రసన్న(33)కి పదిసంవత్సరాల క్రితం కల్లూరు మండలం ఖాన్‌ఖాన్‌పేటకు చెందిన పూల నరేష్‌బాబుతో వివాహం జరిగింది. వీరికి ఒక పాప ఉంది. అయితే వీరి ఇరువురి మధ్యతరచూ గొడవలు జరుగుతుండటంతో మూడేళ్ళ క్రితం అశ్వారావుపేటకు వచ్చినరేష్‌బాబు అక్క దాసరి విజయలక్ష్మి ౖ ఇంట్లోనే నివాసం ఉంటున్నారు. ఈక్రమంలో 23వ తేదీన శనివారం రోజున లక్ష్మి ౖప్రసన్న ఇంట్లో పనిచేస్తుండగాజారిపడి నుదుటికి గాయపడి రక్తగాయాలు కావడంతో వెంటనే రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్ తీసుకువెళ్తున్నానని నరేష్‌బాబు మృతురాలి తల్లిదండ్రులకుసమాచారం ఇచ్చాడు. అక్కడకు వెళ్ళిన మృతురాలి తల్లిదండ్రులు వెంటిలేటర్‌పైశారీరకంగా కుషించుకుపోయి, ఒంటిపై మానిన గాయాలు గమనించారు. చికిత్స పొందుతూ లక్ష్మి ౖప్రసన్న ఆదివారం ఉదయం మరణించడంతో మృతురాలి తండ్రిముదిగొండ వెంకటేశ్వరరావు అల్లుడు నరేష్‌బాబు అతని బంధువులపై అనమానం ఉందనిపోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ యయాతి రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోటావేటర్ కిందపడి ఆరేళ్ల బాలుడు మృతి

## లోక్యతండాలో విషాదం.

*.కూసుమంచి, ఆగస్టు 24 (ప్రభాతవార్త) :*



ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం లోక్యతండా పంచాయతీ శివారు కొత్తతండాలో ఆదివారం విషాదం నెలకొంది. కొత్త తండాకు చెందిన వడ్డియా రాంబాబు తన ఆరేండ్ల కుమారుడు భువనేశ్వర్ తో కలిసి తన పోలంలో ట్రాక్టర్ రోటావేటర్ తో దుక్కి దున్నుతూ ఉన్నాడు. ప్రమాదవశాత్తు భువనేశ్వర్ రోటావేటర్ లో పడి మృతి చెందాడు. కండ్ల ముందే కన్నకొడుకు చనిపోవడంతో తల్లిదండ్రులు బోరుమని రోదిస్తున్నారు. రాంబాబు, దీపిక దంపతులకు ఆరేళ్ల క్రితం కవలపిల్లలు జన్మించారు. సుమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కారు చోరీ...ఇద్దరు వ్యక్తులు అరెస్టు..

## మణుగూరు సీఐ పాటి నాగ రాజు...



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24:*

కారు దొంగతనం కేసులో ఆదివారం ఇద్దరి వ్యక్తులను అరెస్ట్ చేసి కోర్టుకు పంపినట్లు మణుగూరు సీఐ పాటి నాగరాజు తెలిపారు..ఈనెల 13వ తేదీన మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ నగర్ ప్రాంతంలో ఇంటి ముందు నిలిపి ఉన్న మహేంద్ర బొలెరో వాహనాన్ని దొంగతనం చేసిన కేసులో ఇరువురు వ్యక్తులను ఆదివారం మణుగూరు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. బొలెరో వాహన యజమాని మహమ్మద్ ఫిరోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మణుగూరు పోలీసులు దర్యాప్తు చేసి దొంగలను గుర్తించారు. మణుగూరు సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఆదర్శనగర్ చెందిన షేక్ కరీం ముల్లా చెరువు ముందు సింగారం గ్రామానికి చెందిన షేక్ నజీర్ లు మహేంద్ర బొలెరో చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. జల్సాలకు అలవాటు పడి డబ్బు కోసం వాహనాన్ని చోరీ చేసినట్లు నిందితులు అంగీకరించినట్లు తెలిపారు

# మట్టి గణపతులనే పూజించండి

**-ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నివారించండి**

**-భద్రాచలం ఎమ్మెల్యే వెంకటరావు**

*భద్రాచలం (టౌన్), ప్రభాతవార్త :*



పార్వతీదేవి అమ్మవారు శరీరం శుభ్రం చేసుకున్న నలుగు మట్టి నుండి వినాయకుడు ఉద్భవించాడని మన పురాతనాలు చెబుతున్నాయని భద్రాచలం కుమ్మరి సంఘం శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అన్నారు. ఆదివారం మట్టి గణపతుల విగ్రహాలనే పూజించండి అనే కరపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉన్నదని, లేకుంటే ప్రకృతి ప్రళయానికి ఎవరైనా శిరస్సు వంచాల్సిందే అన్నారు. పర్యావరణ పరిరక్షణ భావితరాల సంరక్షణ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం భావితరాలను సంరక్షిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ భద్రాచలం బాధ్యులు గంగాధర వీరయ్య, భద్రాచలం కుమ్మరి సంఘం డివిజన్ నాయకులు విజ్జిగిరి రాజా కిరణ్, గంగాధర సతీష్, సద్దనపు సత్యనారాయణ, వి. నరేష్, జల్లారపు సునీల్, సగ్గం లక్ష్మణరావు, రెల్లి తాతారావు, కొలిచలం నవీన్, విజ్జిగిరి రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మీడియా ఐటి సోషల్ మీడియా వర్క్షా పాల్గొన్న సోషల్ మీడియా జిల్లా కన్వీనర్

*బూర్గంపహాడ్,ఆగస్టు 25 ,ప్రభాతవార్త:*



బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రస్థాయి మీడియా, ఐటి,సోషల్ మీడియా వర్క్ షాప్ బిజెపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ భానోత్ వెంకట్, అన్ని నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బిజెపి రానున్న స్థానిక ఎన్నికల్లో ఎప్పుడు స్థానాలు కైవసం చేసుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను గురించి చర్చించారని తెలియజేశారు. కార్యక్రమంలో షైనీ, రజత్ కోరి ,రాంపండు ,వంశీ, శివకుమార్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐపార్టీకి తీరని లోటు

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ముప్వ వెంకటేశ్వరరావు(లడ్డా)**

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపాడు మండలం సారపాక సిపిఐ కార్యాలయంలో ఆదివారం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ అలవాల సీతారామరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముందుగా సురవరం చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐజిల్లా కార్యవర్గ సభ్యులు ముప్వవెంకటేశ్వరరావు (లడ్డా) మాట్లాడుతూ... సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేతని తెలిపారు. సిపిఐ పార్టీ మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బూర్గంపాడు మండల కార్యదర్శి సబ్బా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం, సిద్ధార్థ సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సింగమనేని ప్రసాద్, అధ్యక్షులు ఎండి సాజిద్, లోకి రెడ్డి శంకర్ రెడ్డి . దాసరి మలుసూర్, పిచ్చమ్మ, జహీర్, బలరాం పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ బూర్గంపహాడ్ ప్రఖండ బాధ్యతలు స్వీకరణ



**బూర్గంపహాడ్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ షష్ఠ్యబ్ది మహోత్సవాలు బూర్గంపహాడ్ ప్రఖండ ఆధ్వర్యంలో ఆదివారం రెడ్డిపాలెం హనుమాన్ దేవాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక పురోహిత్ మందిర సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ మాట్లాడుతూ పరిషత్ 60 ఏళ్లలో హిందూ సమాజం కోసం ఎన్నో సేవలు అందిచి ప్రపంచంలో ఉన్న హిందువులకై పాటుపడుతూ దేశ ధర్మ రక్షణలో జనులను ముందు ఉంచి సేవలు చేస్తుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రఖండ లో నూతన బాధ్యతలు ప్రకటన చేశారు. బూర్గంపహాడ్ ప్రఖండ (మండల) బజరంగ్ దళ్ ప్రముఖ్ గా వడ్డాది లోకాబి శ్రీ రామాంజనేయ రంగనాథ వర్మన్, సహ ప్రముఖ్ గా దుగ్గెంపూడి హర్షవర్ధన్ రెడ్డి, రెడ్డిపాలెం అధ్యక్షుడిగా బిజ్జం శ్రీనివాస రెడ్డి లకు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ ప్రఖండ శ్రీనివాసరెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఆర్పీఎఫ్ 217 బెటాలియన్ ఆధ్వర్యంలో పౌరచర్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




ఛత్తీస్ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా కిస్టారం పోలీసు స్టేషన్ పరిధిలోని సలాటోంగ్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ 217 బెటాలియన్ ఆధ్వర్యంలో యాక్షన్ సివిక్ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం పౌర చర్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచిత ఆరోగ్య సేవలు, ప్రథమ చికిత్స, అవసరమైన మందులు అందించారు. అదనంగా, రేడియోలు,ఉపయోగకరమైన వస్తువులను పంపిణీ చేయడం ద్వారా గ్రామస్తుల రోజువారీ జీవితంలో చిన్న కానీ ముఖ్యమైన అవసరాలను తీర్చడానికి మానవతావాద చర్యలు చేపట్టారు. తమ గ్రామాల సమస్యలను చోటే కెద్వాల్ గ్రామ పెద్దలు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులతో చర్చించి కేఆర్పీ ద్వారా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. 217వ బెటాలియన్ ప్రయత్నాలను గ్రామస్థులు స్వాగతించి దళం పట్ల ప్రగాఢ విశ్వాసం మరియు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్గఢ్ సెక్టార్ ఇన్స్పెక్టర్ జనరల్ మిస్టర్ షాలిన్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మరియు సెక్టార్ (రేంజ్ కొంట) రాజేష్ పాండే, కమాండెంట్ 217వ బెటాలియన్ కేఆర్పీ బాల్ కొంట విజయ్ శంకర్, అసిస్టెంట్ కమాండెంట్ (ఎ కంబైన్డ్ ఆఫీసర్) సంగీత్ కుమార్,అసిస్టెంట్ కమాండెంట్ (సి కంబైన్డ్ ఆఫీసర్) రవి శర్మ పాల్గొన్నారు.




# పీడీఎస్యూ ఆధ్వర్యంలో జీబు జాత యాత్ర ప్రారంభం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::*



విద్యారంగ సమస్యల పరిష్కారణకై ఆదివారం తెలంగాణ విద్యార్థ పోరు బాట (జీబు జాత) యాత్రను పీడీఎస్యూ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడీఎస్యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగేలా శివ ప్రశాంత్,బి.సాయికుమార్ మాట్లాడుతూ ... ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న ,ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నది అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 15 నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ,28 డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు.అలాగే విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు రామ్ చరణ్ డివిజన్ నాయకులు పవన్ కళ్యాణ్, ఒసు శ్రావణి, భుక్యా మనీ భార్గవి, గూగుల్ విష్ణువర్ధన్, షేక్ అబ్దుల్ గని, గండిపల్లి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ని మర్యాదపూర్వకంగా కలిసిన మహంకాళి

*బూర్గంపహాడ్, ఆగస్టు 25, ప్రభాతవార్త:*



రాష్ట్ర రోడ్డు, రవాణా, బిసి సామాజిక వర్గ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టిజి చందర్ తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు హైదరాబాదులో జూబ్లీహిల్స్ గల తన స్వగృహం నందు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి భద్రాచలంలో కొలువున్న భద్రాద్రి రామయ్య ప్రసాదం, అక్షింతలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు నిర్ణయించిన 42 రిజర్వేషన్లపై చర్చించారు. బీసీల రిజర్వేషన్ల సాధనకై బిసి మంత్రులు పోరాడి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం అధ్యక్షులు బందారు రాజు, ఉపాధ్యక్షులు చిప్పారాజు, బీసీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసింది

**-తెలంగాణ జాగృతి యువజన విభాగం**

**రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి**

నర్సంపేట,ఆగస్టు 24,ప్రభాతవార్త

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారి ఆదేశాల మేరకు తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర కార్యవర్గం జిల్లాల పర్యటన చేపట్టడం జరిగింది. దీంట్లో భాగంగా ఆదివారం తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తడిగొప్పుల మల్లేష్ గారి ఆధ్వర్యంలో నర్సంపేటలో ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడానికై వారు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీల విషయం మరియు వారు ఇచ్చినటువంటి అనేక హామీల అమలు కోసం యువతలో చైతన్యాన్ని కలిగించటం కొరకై ఈ జిల్లాల పర్యటన చేపట్టడం జరిగింది.



కార్యక్రమంలో తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువతను ఏ విధంగా మోసం చేసిందో చెప్పడం జరిగింది. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి 4000 రూపాయల నుండి మొదలుకొని ఆడపిల్లలకు స్కూటీలు, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడపిల్లకి 2500, యూత్ కమిషన్ ఏర్పాటు చేసి 10 లక్షల రూపాయలు ఎలాంటి వడ్డీ లేని రుణాలను ఇచ్చేటువంటి పథకాలు అయితేనేమి, యువ వికాసంలో ఐదు లక్షల రూపాయల వరకు రుణాలు ఇచ్చే పథకం ఇలా చెప్పుకుంటూ పోతే వారు ఇచ్చినటువంటి 420 హామీలలో ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా కాలయాపన చేస్తూ రైతులకు కూడా సరైనటువంటి సమయంలో యూరియాను సరఫరా చేయడంలో విఫలమైనటువంటి ఈ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య నిరంతర పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్వాల జితేందర్ ప్రజాపతి, నునావత్ రవి రాథోడ్, జాగృతి నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ నియోజకవర్గ నాయకులు వంశీ, రాజు , నవీన్, సురేష్, పూర్ణచందర్, శరత్ ,కాజా,మణికంఠ, పాషా,అభిలాష్ ,రాకేష్, వినోద్,పృథ్వీ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరు ఎరిగింపు కార్యక్రమం

నర్సంపేట,ఆగస్టు24,ప్రభాతవార్త



త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంన శ్రీ కృష్ణుడి ప్రతిమను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు ఆగస్టు 16 న శనివారం నాడు వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం సర్వాపూర్‌లో వజ్జ లక్ష్మయ్య గారి ఇంటి వద్ద వేదిక నిర్మించి,కొలువు తీర్చి,స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు,భగవద్గీత శ్లోక పారాయణం చేసి 9 వ రోజు ఆగస్టు 24న ఆదివారం శ్రీకృష్ణ ప్రతిమ కొలువు ప్రాంతం నుండి బయలుదేరి సర్వపూర్ శ్రీ కృష్ణుడు కొలువు ప్రాంతం నుండి బయలుదేరి మెయిన్ రోడ్డు పైన,పాకాల రోడ్డు మీదుగా నర్సంపేట అంగడి నుండి నేతాజీ గల్లీలో నుండి గాంధీ బొమ్మ గల్లీ వరకు వెళ్ళి తిరిగి శ్రీకృష్ణుడు కొలువు ఉన్న ప్రాంగణం వరకు ఊరేగింపు కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో గ్రామస్థులు పెద్దలు పాల్గొన్నారు. నేటి ఊరేగింపు తో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి గారు,ఉత్సవ నిర్వాహకులు వజ్జ పాపక్క , రజిత, వీరాస్వామి, విజయలలిత, సుమలత, సుష్మ,వంశీ,శ్రీసాయి,రేఖ స్వరూప, రమేష్, చిన్మయి, బన్నీ, స్రవంతి,శ్రీలత,సంయుక్త,జయసుధ,రామకృష్ణ, నిరోషా,సంతసా,వరుణ్ మహబూబాబాద్ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నల్లబెల్లి, ఆగస్టు 24,ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పొడి శెట్టి పైడిరాజు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించడంతోపాటు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ముందుగా మృతదేహంపై పూలమాలవేశారు. వీరి వెంట నాయకులు కొండి.అశోక్ మాసంపల్లి అఖిల్ మురికి రవి భాష బోయిన సమ్మయ్య కొత్తపెల్లి రమణాచారి గాజు బిక్షపతి కనకం సాల్మహల్. సాగర్ కన్నబోయిన రాజు పొడేటి కిషోర్ సురేష్ హరీష్, సిద్ధూ బాబురావు శంకర్ రాజు తదితరులున్నారు.

## నర్సంపేటలో బాయర్ కంపెనీ నూతన ఉత్పాదన బికోటా ఆవిష్కరణ

నర్సంపేట,ఆగస్టు24,ప్రభాతవార్త



నర్సంపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్ ఆవరణలో ఆదివారం బాయర్ కంపెనీ ఆధ్వర్యంలో నూతన ఉత్పాదన బికోటాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బికోటా గుళికల మందును వరి పొలంలో నాటు వేసిన 15-25 రోజుల మధ్యలో వాడుకోవాలని, దీని వాడకంతో వరి పంటను మోగి పురుగు మరియు ఉల్లికోడు (రాగి గొట్టం) నుండి సమర్థవంతంగా రక్షి ంచుకోవచ్చని తెలిపారు. ఫలితంగా పంటలో అధిక పిలకలు పెరిగి, పచ్చగా వృద్ధి చెంది, రైతులకు ఎక్కువ దిగుబడి అందిస్తుంది అని వివరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సుమారు 30 గ్రామాల నుండి 800 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాయర్ కంపెనీ ప్రతినిధులు హితేష్ శర్మ, శ్రవణ్ కుమార్, అశోక్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, సతీష్, డిస్ట్రిబ్యూటర్ నాగుర్ల వెంకన్న, నరేంద్ర కుమార్ మరియు నర్సంపేట డీలర్లు పాల్గొన్నారు.

## నర్సంపేట సబ్‌జైలర్ సస్పెండ్

నర్సంపేట,ఆగస్టు 24,ప్రభాతవార్త



పట్టణానికి చెందిన మహిళా ఖైది సుచరిత ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘునటలో స్థానిక సబ్ జైలర్ లక్ష్మిశృతి సస్పెండ్ అయ్యారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నర్సంపేటకు చెందిన పెండ్యాల సుచరిత వ్యభిచారం కేసులో ఈనెల 13న హన్మకొండ సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఆరెస్ట్ అయ్యి నర్సంపేట సబ్ జైలుకు పంపారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మహిళా ఖైది సుచరితను చికిత్స కోసం పట్టణంలోని ప్రభుత్వ ఆసపత్రిలో చేర్పించగా ఈనెల 21 మృతి చెందింది. ఈ ఘటనపై దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. సుచరిత మృతికి జైలరే కారణం అంటూ ఆందోళన నిర్వహించారు. దీంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టగా ఖైది ఆరోగ్య పరిస్థితిని జైలర్ పట్టించుకోకపోవడం వల్లనే ఆమె మృతి చెందినట్లు తేల్చారు. విధిల్లో నిర్లక్ష్యం వహించిన జైలర్‌పై సస్పెండ్ వేటు వేశారు. వరంగల్ మహిళ జైలర్ స్రవంతిని నర్సంపేట జైలుకు ఇన్చార్జి జైలర్‌గా నియమించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మెడికల్ బోర్డు నిర్వహణపై కార్మికుల్లో తీవ్ర ఆందోళన

**- ఏబీకేఎంఎస్ ఆద్వర్యంలో బహిరంగ సభ**

కొత్తగూడెం, ఆగస్టు 24 - ప్రభాతవార్త:



కొత్తగూడెం మిలీనియం డీ కాలనీ కార్మికవాడలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్ - బీఎంఎస్) ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించబడింది. ఈ సభకు కొత్తగూడెం ఏరియా కోశాధికారి కాసర్ల మోహన్ అధ్యక్షత వహించగా, ప్రధాన వక్తగా యూనియన్ కార్యదర్శి పి. మాధవ నాయక్ పాల్గొని కార్మికుల సమస్యలపై విస్తృతంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి కార్మికులు మెడికల్ బోర్డు విధానాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల జూలై 30, 31 తేదీలలో నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డులో కంపెనీ వ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు రిఫర్ అయిన సుమారు 70 మంది కార్మికులకు మాత్రమే అవకాశం కల్పించగా, వారిలో 55 మంది హాజరయ్యారు. అందులో 50 మందిని ఫిట్‌గా ప్రకటించగా, కేవలం 5 మందిని మాత్రమే మెడికల్ ఇన్వాలిడేషన్ చేశారని వివరించారు. కావున, సర్క్యులర్‌లో స్పష్టంగా పేర్కొన్నట్లుగా తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారందరికీ మళ్లీ మెడికల్ బోర్డులో అవకాశం కల్పించి, సర్క్యులర్ ప్రకారం అన్‌ఫిట్‌గా ప్రకటించాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ 5 మందిని ఏ ప్రమాణాల ఆధారంగా ఇన్వాలిడేషన్ చేశారో? అదే సమయంలో గుండె, కిడ్నీ, పెరాలసిస్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారిని ఎలాంటి ఆధారంతో ఫిట్‌గా ప్రకటించారో? అనే ప్రశ్నలకు ఇప్పటివరకు యాజమాన్యం ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోందని అన్నారు. గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు, పెరాలసిస్ వంటి తీవ్రమైన అనారోగ్యాలతో గతంలో ఇన్వాలిడేషన్ పొందిన వారు ఈసారి ఫిట్‌గా ప్రకటించబడటం తీవ్రమైన విరుద్ధత అని, దీనిపై కార్మికులు మరియు వారి కుటుంబాలు మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గుండె, కిడ్నీ, క్యాన్సర్, పెరాలసిస్ వంటి తీవ్రమైన వ్యాధులతో పాటు మోకాళ్ల నొప్పులు (గ్రేడ్4), ఫిట్స్, వినికిడి సమస్యలు, చూపు తగ్గిపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్న అనేక మంది కార్మికులు మెడికల్ బోర్డు న్యాయం జరుగుతుందా లేదా అన్న అనుమానంతో ఆవేదన చెందుతున్నారని అన్నారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు సర్క్యులర్‌లో పేర్కొన్న తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న కార్మికులను ఫిట్‌గా ప్రకటించడం అత్యంత అన్యాయం. కావున అట్టి వారిని తిరిగి మెడికల్ బోర్డులో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, ఉపాధ్యక్షులు రాంసింగ్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఎం. శ్రీనివాస్, కె. ప్రకాష్, చంద్రశేఖర్, రేణుక (స్టాఫ్ నర్స్), కాంట్రాక్ట్ వర్కర్స్ జనరల్ సెక్రటరీ ఇనుపనూరి నాగేశ్వరరావు, మెయిన్ హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ శ్రవణ్ కుమార్, పివికే పిట్ సెక్రటరీ ధారావత్ నాగేశ్వరరావు, మెయిన్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ రాజేష్, ఆటో వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ వడ్డీ కాసులు, గోపి కృష్ణ, సుధాకర్, ఎండీ కాలనీ నివాసులు, మహిళా ఉద్యోగులు శ్వేత (ఎక్స్‌రే టెక్నీషియన్), కళ్యాణి, ప్రసూన, పెర్సి (క్లర్క్), నరేష్, మోహన్ లాల్, లక్ష్మణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.



# తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు...

**- సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ హెచ్చరిక**

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:







అన్నపురెడ్డిపల్లిలోని అన్ని కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు వేసి. కమిటీలు చురుకుగా కర్తవ్యంను నిర్వర్తించేందుకు సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ సూచనలు ఇచ్చారు. యాంటీ ర్యాగింగ్ పోస్టర్లు ప్రదర్శించి అవగాహన కల్పించారు. సహ విద్యార్థులపై ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిందితులపై యాక్ట్ 1997 ప్రకారం చర్యలు తీసుకుంటామని. కళాశాల యాజమాన్యం కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు భావిభారత పౌరులుగా సమాజంలో గర్వించదగ్గ గుర్తింపు పొందే సమయంలో తోటి వారితో సత్ప్రవర్తనతో మెలుగుతూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని హితవుపలికారు.

# రెండోరోజు కొనసాగిన రక్తదాన శిబిరం

పాల్వంచ టౌన్, ఆగస్టు 24 - ప్రభాతవార్త:






ప్రజాహిత బ్రహ్మ సమాజం ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్ నిర్వహించారు. రెండో రోజు నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బి వెంకటరెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్ రామారావు, సురేష్, జానయ్య, శ్రీనివాసరావు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ మురళి పాల్వంచ చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలవాది ప్రకాష్ ఇంకా మిగతా కానిస్టేబుల్స్ 30 మంది పైగా బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో భానుచందర్ మూర్తి, నాగలక్ష్మి డిస్పోజబుల్ వారు కొప్పరపు సుబ్బారావు, కొప్పరపు సౌజన్య, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సంక సర్వేశ్వరరావు, వనిత వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సంక రమా వాసవి క్లబ్ జిల్లా నాయకులు గుబ్బ దుర్గ ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్

భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో మల్లారెడ్డి నారాయణ స్పెషలిస్ట్ డాక్టర్లచే సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ ను నిర్వహించడం జరిగినది అని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు. సి అండ్ ఎండి బలరాం ఆదేశం మేరకు, డైరెక్టర్, పా గౌతం పోట్రూ సలహా మేరకు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ గారి సూచన మేరకు భూపాలపల్లి ఏరియా జీఎం ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు 450 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరైన మెడిసిన్ లు మరియు ఆరోగ్యం పట్ల , ఆహారం తీసుకోవలసిన విధానం పట్ల, సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ హెల్త్ చెకప్ క్యాప్ ను ఏర్పాటు చేసినందుకు, ఉద్యోగులు, ఉద్యోగ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి వైద్య సేవలు ఇంకా సింగరేణి యాజమాన్యం సింగరేణి కుటుంబాలకు అందించాలని, వరంగల్ హైదరాబాద్ కు వెళ్లాలంటే మాకు చాలా వ్యయ, ప్రయాసలు అవుతున్నాయని, కనుక ఇంకా కొన్ని విభాగాల స్పెషలిస్ట్, డాక్టర్లను వైద్య సేవలు, అందించుటకు కృషి చేయాలని ఉద్యోగులు, జీఎం కు తెలియజేశారు . జీఎం సానుకూలంగా స్పందించి తదుపరి నిర్వహించే క్యాంపులో ఇంకా కొంతమంది నిపుణుల డాక్టర్లచే నిర్వహిస్తామని, ఉద్యోగులకు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, సీఎంఓఏ భూపాలపల్లి అధ్యక్షులు నజీర్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ విజేందర్, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధిరాలు శ్రీమతి శేషారత్నం, ఇంచార్జ్ తిదిలీవీ, డాక్టర్ గోపి కృష్ణ, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు, డాక్టర్ పి ఎస్. గౌతమ్ (కార్డియాలజిస్ట్,) డాక్టర్ ఉజ్వల్ గాజుల( గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్,) డాక్టర్ ఏ జగదీష్ (న్యూరాలజిస్ట్,) డాక్టర్ కే .శేషు మోహన్ (యూరాలజిస్ట్,) మరియు ఏరియా ఉన్నతాధికారులు, ఏరియా హాస్పిటల్ లోని డాక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సురవరంకు నివాళులు

భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త

సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం సిపిఐ, వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కొనియాడారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో సురవరం మృతికి సంతాపంగా సిపిఐ నాయకులు సురవరం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు నివాళులు అర్పించారు. అనంతరంరాజ్ కుమార్ మాట్లాడుతూ.. పార్టీలో అంచలంచలుగా ఎదిగి అజాతశత్రువుగా పేరుగాంచిన గొప్ప నాయకుడని కొనియాడారు. 1942లో మహబూబ్ నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో జన్మించిన సుధాకర్ రెడ్డి 1960 వచ్చేసరికి ఏఐఎస్ఎఫ్ విద్యార్థినేతగా ఎదిగి 1966 లో ప్రతి సంఘ జాతీయ కార్యదర్శిగా పనిచేశారని 1972లో అఖిల భారత యువజన సంఘం జాతీయ కార్యదర్శిగా పనిచేశారని వారు గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న గొప్ప విప్లవ కారుడని 2007 నుండి జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2012 నుండి 2019 వరకు సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని వివరించారు. రాజకీయాలలో అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరుగా పార్టీలో అంచలంచలుగా ఎదిగినారని తెలిపారు. వక్తగా మార్క్సిస్ట్ సిద్ధాంతకర్తగా ఎదిగిన నేత అని తెలిపారు. 1998లో 2004లో నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చి నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా కృషి చేసి ఉత్తమ పార్లమెంట్ పార్లమెంటరియన్ గా పేరు తెచ్చుకొని అనేక కమిటీలలో బాధ్యతలు నిర్వహించిన గొప్ప మేధావి అని కొనియాడారు. తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడమే సుధాకర్ రెడ్డికి నిజమైన నివాళిలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు క్యాథరాజ్ సతీష్, కొరిమి సుగుణ, మాతంగి రామచందర్, ఆసిఫ్ పాషా నూకల చంద్రమౌళి, జి శ్రీనివాస్, తాళ్ల పోషం, తోట రామచందర్, పాల్గొన్నారు.




# కార్మికులకు చేయూతనివ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వా**

పాల్వంచ టౌన్, ఆగస్టు 24 - ప్రభాతవార్త:



కార్మికుల తోపాటు అన్నీ వర్గాల ప్రజలకు చేయూతనివ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. విధ్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు, భూ నిర్వాసితులకు ఈ నెల 22 తేదీన హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తోపాటు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, విధ్యుత్ శాఖ ఉన్నతధికారులు, కార్మిక సంఘాలు నియామక పత్రాలు అందజేశారు.పాల్వంచ కేటీపీఎస్, జెన్కో కోల్ ప్లాంట్ లో డిపెండెంట్ జేపీఏగా నియామక పత్రం అందుకొన్న వికలాంగుడు వడ్లానపు కిరణ్ కుమార్ ఆదివారం కొత్వాల ను కలిసి పత్రాన్ని చూపించారు. పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు కేటీపీఎస్‌లో ఎలాంటి కారుణ్య నియామకాలు, భూ నిర్వాసితులకు ఎలాంటి ఉద్యోగావకాశాలు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నియామకాలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే కేటీపీఎస్ జెన్కో కు లాభాలు వస్తున్నాయన్నారు. దీనితో కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ 7 వ దశ కార్మికులు వడ్లానపు వీర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ టౌన్, ఆగస్టు 24 - ప్రభాతవార్త:

కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి గుడిలో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచి కాక జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అదే విధంగా దేవాలయ ఆవరణలోని అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఉచితంగా పులిహోర ప్రసాద వితరణ చేశారు. దేవస్థాన ఈవో రజినికుమారి, పాలక మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావు, అడుసుమిల్లి సాయిబాబా, శనిగరపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్‌బాబు, దుగ్గిరాల సుధాకర్‌లు పర్యవేక్షించారు.



# ప్రజలకు రాజ్యాంగం తెలిస్తే

## - వీరికి ప్రమోదం - వారికి ప్రమాదం

## - పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు






**బోనకల్, ప్రభాతవార్త :**

రాజ్యాంగ విద్య ప్రజలకు అందిస్తే కొందరికి ప్రమోదంగా ఇంకొందరికి ప్రమాదంగా ఉంటోందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో రాజ్యాంగ అధ్యయనం ఎవరికి ప్రమోదం? ఎవరికి ప్రమాదం? అనే అంశంపై మాట్లాడారు. ప్రకృతి విధ్వంసం లేని, అందరికీ సమాన అవకాశాలు కల్పించే అభివృద్ధిని కోరుకునేవారు రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పోరాడుతున్నారన్నారు. పౌరులకు హక్కులతో పాటు విధులను, బాధ్యతలపై అవగాహన కల్పిస్తే చైతన్యం పెరిగి మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యార్థులు, ప్రజలు, అధికారులు, పాలకులు, న్యాయకోవిదులు ... ఇలా అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగంపై అవగాహన పెంచుకుని రాజ్యాంగ విలువలను కాపాడుకోకపోతే దేశ మనుగడ ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రజాస్వామ్యం మెరుగుపడాలంటే ఓటు విలువను ప్రచారం చేయాలని ఎన్నికల సంఘం స్వతంత్రంగా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలన్నారు. పెట్టుబడిదారులే నేరుగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతే చట్టాలు దుర్వినియోగం కావడమే కాకుండా కొత్త చట్టాలు వారికి అనుకూలంగా చేసుకుంటారన్నారు. ఈ పరిస్థితి విషమంగా తయారుకాకూడదంటే ప్రజలు చైతన్యం పెంచుకుని సరైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని సూచించారు. ఎవరైతే లాభాల వేటలో ప్రకృతి విధ్వంసం సృష్టిస్తారో, ఎవరైతే సమాజంలో అసమానతలు, మౌఢ్యం ఉండాలనుకుంటారో, అవినీతి, అరాచకాలు సృష్టిస్తారో, అధికార దుర్వినియోగానికి పాల్పడతారో వారు రాజ్యాంగ విలువలు ప్రజలకు తెలియకూడదని, ప్రజలు చైతన్యం కాకూడదని కోరుకుంటారన్నారు. ప్రజలు చైతన్యం పొందితే వారికి ప్రమాద ఘంటికలు మోగినట్లేనన్నారు. రాజ్యాంగం మౌళిక స్వరూపం మార్చే కుట్రలు, ప్రాథమిక హక్కులకు భంగం వాటల్లే కుట్రపూరిత చట్టాలను తెచ్చే ప్రయత్నాలను ప్రజాస్వామిక వాదులు ప్రజల మద్దతుతో పోరాటాల ద్వారా తిప్పికొట్టాలన్నారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్ లోఈరోజు స్టడీ సర్కిల్లో పాల్గొన్న వారి పేర్లు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు,కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు,జొన్నలగడ్డ సునీత, ఎరగాని కృష్ణవేణి, చలమల హరి కిషన్ రావు, బొప్పాల రమేష్, బూర్గుల అప్పాచారి, గండు సైదులు, ఉప్పర శ్రీను, పిల్లలమర్రి వెంకట అప్పారావు, చేపూరి వెంకటేశ్వర్లు, బోయినపల్లి పున్నయ్య, షేక్.సిలార్, గుగులోతు నరేష్, పెద్దప్రోలు కోటేశ్వరరావు, తేనె వెంకటేశ్వర్లు , బి గోపి తదితరులు పాల్గొన్నారు.

# వెలగపూడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల




**మధిర ఆగస్టు 23 ప్రభాతవార్త :**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మార్కెట్ మాజీ డైరెక్టర్ వెలగపూడి శివరాం ప్రసాద్ కుటుంబాన్ని ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. మధిర మండల పరిధిలోని సిరిపురం గ్రామం లో వెలగపూడి స్వగృహానికి చేరుకున్న ఆయన శివరాం ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో తన వెంట ప్రధానంగా నడిచిన వ్యక్తిగా వెలగపూడి శివరాం ప్రసాద్ ను కొనియాడారు. వెలగపూడి శివరాం ప్రసాద్ మరణం ఆయన కుటుంబానికి, అనుచరులకు పెద్ద లోటని మంత్రి అన్నారు.మంత్రి వెంట డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.వాసిరెడ్డి రామనాథం, జిల్లా కాంగ్రెస్ నాయకుడు మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జున తదితరులు ఉన్నారు.

# శరీర దానం వైద్య విద్యా దానంతో సమానం

## - మంగమ్మ సంస్కరణ సభలో వక్తలు



**మధిర ఆగస్టు 24 ప్రభాతవార్త :**

మరణానంతరం మానవ శరీరాన్ని దహనం లేదా ఖననం చేసి వృధా చేయటం కన్నా, వైద్యకళాశాల విద్యార్థుల బోధనావసరాల నిమిత్తం ఇవ్వటం వైద్య విద్యకు దోహదపడినట్లు అవుతుందని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు అన్నారు. ఇటీవల మృతి చెందిన శతాధిక వృద్ధురాలు రమావత్ మంగమ్మ సంస్మరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాధవరపు మాట్లాడుతూ, వైద్య విద్యలో వెలుగు చూస్తున్న అనేక వ్యాధులకు పరిశోధనలు నిర్వహించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పరిస్థితులను కల్పించేందుకు వైద్య విద్యను అభ్యసించే యువతకు ప్రాక్టికల్ పరిజ్ఞానం అవసరమని అన్నారు. ఇలా శరీర దానాలు చేయడం ద్వారా వైద్య విద్యార్థులు భవిష్యత్ వైద్యులుగా సమాజానికి సేవచేసే అవకాశం కల్గుతుందన్నారు. నిరక్షరాస్యులైన మంగమ్మ పార్థివ దేహాన్ని విద్యార్థుల పరిశోధనకు గాను అప్పగించడం ద్వారా కుటుంబ సభ్యులు ఆమె జీవితానికి సార్థకతను పరోక్షంగా కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, కొన్రెడ్డి మల్లారెడ్డి, సత్యనారాయణ, పగడాల నాగేశ్వరరావు , ఎంద్రపల్లి పద్మావతి, సంక్రాంతి శ్రీనివాసరావు, ఎడవల్లి నాగభూషణం, టి.వి.రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మునుగోటి వెంకటేశ్వరరావు, అప్పారావు, మాధవి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, బంధు మిత్రులు పాల్గొని, దేహదాత మంగమ్మకు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను అభినందించారు.

# గోకినేపల్లిలో పోలీసుల అవగాహన సదస్సు

## - సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి



**ముదిగొండ, ఆగస్టు 24 (ప్రభాతవార్త):**

ముదిగొండ పోలీస్ స్టేషన్ సీఐ ఓ. మురళి ఆధ్వర్యంలో గోకినేపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మురళి గ్రామస్తులకు సీసీ కెమెరాల ఏర్పాటు అవసరాన్ని వివరించడంతో పాటు డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేకంగా సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో గోకినేపల్లి గ్రామస్తులు స్వయంగా ముందుకు రావడాన్ని సీఐ. మురళి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.






# మాజీ సర్పంచ్ వెంకట్రావమ్మ మృతి

## - పలువురి సంతాపం



**ఎర్రుపాలెం, ఆగస్టు 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శఖునవీడు మాజీ సర్పంచ్ సూరనేని వెంకట రావమ్మ (69) ఆదివారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందారు. వెంకట్రావమ్మ భర్త సూర నేని రామకోటయ్య తాజా మాజీ వైస్ఎంపీపీగా పనిచేశారు. వెంకట్రావమ్మ మృత దేహాన్ని పలు పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలిపారు.మృతురాలికి భర్త,వివాహితులైన ఇద్దరు కుమారులు కుమారులు ఉన్నారు.మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.సంతాపం తెలిపిన వారిలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల రాజు, నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,చావా రామకృష్ణ,పసుపులేటి వెంకటనారాయణ,య రమల విజయభాస్కర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, పంభి సాంబశివరావు, మొండితోక జయకర్ రంగశెట్టి కోటేశ్వరరావు, కరివేదు వెంకటేశ్వరరావు, వ యా ల వా ్ర రి శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, గంట తిరపతమ్మ, నాయకులు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.



# శాంతి నిలయంలో బత్తినేని రాకేష్ జన్మదిన వేడుకలు

**బోనకల్, ప్రభాతవార్త :**

బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగప్రసాద్, నీరజల ద్వితీయ పుత్రుడు, ప్రముఖ ఎన్ఆర్ఐ బత్తినేని రాకేష్ జన్మదిన వేడుకలను స్థానిక శాంతినిలయం మానసిక వికలాంగుల కేంద్రంలో అదివారం నిర్వహించారు. మానసిక వికలాంగులకు సమక్షంలో బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ కేక్ కట్ చేసి వేడుకలను జరిపారు. అమెరికాలో స్థిరపడిన రాకేష్, తన సోదరుడు ప్రకాశ్, తన తండ్రి బత్తినేని నాగప్రసాదరావు సమక్షంలో బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఖమ్మంలో సావరిన్ సాఫ్ట్వేర్ కంపెనీని స్థాపించి 10 మంది ఉద్యోగులతో మొదలై నేడు వేలాది మంది ఉద్యోగులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. ఎంతోమంది నిరుద్యోగులను ఉద్యోగులు తీర్చిదిద్దిన ఘనత రాకేష్. మండల కేంద్రంలో ప్రతి నెల మొదటి ఆదివారం తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపులు, రాయన్నపేట, నారాయణపురం గ్రామాల్లో వాటర్ంట్లు, క్యాన్సర్ అవగాహన క్యాంపులు, ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నిచర్, పుస్తకాలు, కంప్యూటర్లు అందిస్తూ సేవా కార్యక్రమాలు సాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఎఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కమిషనర్కు చేరిన సత్తుపల్లి ఎరువుల దుకాణాలు వ్యవహారం..

## - ఎరువులు దుకాణాల డీలర్లకు సర్కులర్ జారీ చేసిన ఏడిఏ...




**సత్తుపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త :**

దేశానికి రైతే వెన్నుముక రైతు లేనిదే రాజ్యం లేదు, అలాంటి రైతులకు ఏ విధమైన అన్యాయం జరగకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఓవైపు ధనార్జనే ధ్యేయంగా వ్యాపారులు రైతులని ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారని విమర్శలు లేక పోలేదు. వ్యవసాయ సీజన్ లో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నకిలీ ఎరువులు పురుగుమందులు, కల్తీ విత్తనాలు, లాంటి చర్యలకు పాల్పడ్డ దుకాణ డీలర్లపై పిడి యాక్ట్ కింద కేసులు పెట్టి, లైసెన్సులు రద్దు చేయాలని సంబంధిత అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ రైతుల్ని ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నారని పలుచోట్ల విమర్శలు వస్తున్నాయి.

## - కమిషనర్కు చేరిన రెండు దుకాణాల తీరు...

ప్రభుత్వం రైతులకు ఆర్థిక భారం కలక్కుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నప్పటికే ఎరువులు దుకాణాల తీరు లో మార్పు లేదని రైతులు ఫిర్యాదులు మేరకు ఖమ్మం సిపి సునీల్ దత్తు ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ పోలీసులు సత్తుపల్లి ఎరువులు దుకాణాలలో మారువేశాలలో దాడులు చేసి రెండు షాపుల లో ఎరువులుఅధిక ధరలకు వి క్రయిస్తున్నారని కేసులు నమోదు చేయడం విధితమే.

యూరియా 45 కేజీల బస్తా ఎమ్మార్పీ రేటు 267 రూపాయల కాగా, బస్తా 330 రూపాయలకుఎక్కువ రేటుకు అమ్ముతున్నారని రెండు షాపులపై ఆధారాలతో సహా టాస్కోర్స్ పోలీసులు సేకరించారు. ఇట్టి ఆధారాలు వ్యవసాయ శాఖకు ఫిర్యాదు చేయడంతో, సత్తుపల్లి ఏడిఏ శ్రీనివాసరెడ్డి రెండు షాపులకు సంజయ్ షి నోటీసు లో ఇవ్వగా నోటీసులకు డీలర్లు జవాబు సక్రమంగా ఇవ్వక పోవటంతో ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి అట్టి వివరాల నివేదికను రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ గోపికి పంపించారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చేంతవరకు 15 రోజులు పాటు ఎరువులు విక్రయించొద్దని అట్టి షాపులలైసెన్సు ను నిలుపుదల చేయటం జరిగింది. అదేవిధంగా ఎరువులు షాపులు డీలర్ల అందరికీ కూడా ఈ వ్యవసాయ సీజన్లో ఎరువుల విషయంలో రైతుల్ని ఇబ్బంది పెట్టొద్దని సర్కులర్ జారీ చేసినట్లు ఏడీఏ శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రభాత వార్తకు చెప్పారు. 100 కిలోమీటర్ల దూరం అయిన ఖమ్మం నుండిటాస్క్ ఫోర్స్ పోలీసులు మారువేషన్లో వచ్చి ఎరువుల దుకాణాలు పై ఆకస్మికంగా దాడులు చేసి యూరియా అధిక ధరలకు అమ్ముతున్నారని కేసులు నమోదు చేసే అంతవరకు స్థానికంగా ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు ఎవరు గుర్తించక పోవటాన్ని ఆ శాఖ తీరుపై రైతు సంఘం నాయకులు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు.

## - ఒకరు మంత్రి, ఒకరు మాజీ ఎమ్మెల్యే అనుచరులు...

ఖమ్మం టాస్క్ ఫోర్స్ పోలీసులు మారువేశాల్లో సత్తుపల్లి ఎరువులు షాపుల్లో ఆకస్మికంగా దాడులు చేసి రెండు షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని గుర్తించడం జరిగింది. ఇందులో ఓ షాపు యజమాని వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరులుగా, మరో షాపు యజమాని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ల ముఖ్య అనుచరులుగా సత్తుపల్లిలో ప్రచారం జరుగుతుంది. ఈషాపులపై ఏ విధమైన కేసులు లేకుండా క్లీన్ షిట్ గా బయటపడేందుకు దుకాణ యజమానులు మంత్రి ద్వారా తీవ్రంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సత్తుపల్లిలో జోరుగా ప్రచారం జరుగుతుంది.ఇంతటి పరపతి ఉన్న ఈ డీలర్లపై ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో వేచి చూద్దాం.

# నిజాయితీ చాటుకున్న సత్తుపల్లి డిపో డ్రైవర్ రాంబాబు...

## - ప్రయాణికుడు మర్చిపోయిన లక్ష నగదు తిరిగి అప్పగింత...

## - డ్రైవర్ను అభినందించిన డిఎం..

**సత్తుపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త :**



ప్రయాణికుడు మర్చిపోయిన లక్ష రూపాయల నగదు తో కూడిన బ్యాగును తిరిగి అప్పగించి తన నిజాయితీ చాటుకున్న సత్తుపల్లి డిపో డ్రైవర్ బి రాంబాబు( ఈ 825700). వివరాల్లోకెళ్తే ఆదివారం ఉదయం ఎంజీబీఎస్ నుండి టీఎస్ వీ4 జెడ్ 0278 సూపర్ లగ్జరీ బస్సులో జోగులాంబ గద్వాల జిల్లా దర్రూరు గ్రామానికి చెందిన ఆటో నరసింహ అనే ప్రయాణికుడు సత్తుపల్లికి టికెట్ తీసుకొని ప్రయాణిస్తున్నాడు. సూర్యాపేట బస్టాండ్ లో భోజనానికి ఆగిన సమయంలో తన వద్ద లక్ష రూపాయల నగదుతో ఉన్న బ్యాగును మరిచిపోయి దిగిపోయినాడు. తరువాత తెలుసుకుని డ్రైవర్ బి రాంబాబు( ఈ .825700) సమాచారం అందించగా డ్రైవరు వెళ్లి వెతకగా నగదుతో కూడిన బ్యాగు కనిపించడంతో జాగ్రత్తగా తన వద్ద ఉంచుకొని సత్తుపల్లి వరకు తీసుకువచ్చారు.వెనక వస్తున్న బస్సులో సత్తుపల్లి వరకు ప్రయాణించి డ్రైవర్ వద్దన్న బ్యాగును చూసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. డ్రైవర్ బి.ఆర్ బాబు తనకు దొరికిన నగదు తో కూడిన బ్యాగును స్టేషన్ మేనేజర్ జాలాది ఆనందం, ఎడిసి పాటి .అప్పారావు సెక్యూరిటీ కానిస్టేబుల్ నరేష్ సమక్షంలో ఆధార్ కార్డు ఆధారంగా ప్రయాణికునికి తిరిగి నగదును అప్పగించారు. ప్రయాణకు పోగొట్టుకున్న లక్ష రూపాయలు నగదు డ్రైవర్ రాంబాబు నిజాయితీతో ప్రయాణికుడికి ఇచ్చినందుకు డిఎం రాజ్యలక్ష్మి అభినందించారు. తను పోగొట్టుకున్న నగదు దొరుకుతుందని అనుకోలేదని సత్తుపల్లి డిపో డ్రైవర్ ఎంతో నిజాయితీతో తనకు డబ్బులు తిరిగి అప్పగించడం సంతోషంగా ఉందని ప్రయాణికుడు నరసింహ ఆనందం వ్యక్తం చేశారు. సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఆర్టీసీ అధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మూగజీవి ప్రాణం కాపాడిన రక్షక బృందాలు, గజ ఈతగాళ్ళు

## -ప్రశంసల జల్లు కురిపించిన జంతు ప్రేమికులు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం వద్ద గోదావరి నదిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుకువస్తున్న మూగజీవిని రక్షక బృందాలు గజ ఈతగాళ్ళు కాపాడారు. వివరాలలోకి వెళితే ... గోదావరి నదీ వద్ద భక్తులు ఎవ్వరూ నదీ లోపలికి దిగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్‌డీఆర్ఎఫ్ బృందం, అగ్నిమాపక శాఖ సిబ్బంది, పోలీసు యంత్రాంగం, గజ ఈతగాడు కరుకు ప్రసాద్ బృందం గస్తీ కాస్తుండగా మంగళవారం సాయంత్రం గోదావరి నదీలో ప్రాణపాయ స్థితిలో ఒక గేదె కొట్టుకురావడాన్ని గమనించి వెంటనే హుటాహుటిన గజ ఈతగాడు కరుకు ప్రసాద్ తన బోట్ సహాయంతో మూగ జీవిని తీర ప్రాంతానికి తెచ్చే ప్రయత్నం చేశాడు. తీర ప్రాంతానికి రాగానే ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మూగజీవితాన్ని ఒడ్డుకు తీసుకుని వచ్చారు. సమాచారం అందుకున్న జంతు ప్రేమికుడు ఎలిపే ఉదయ్‌కుమార్ ప్రాథమిక చికిత్స చేసి పశువైద్యశాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న వైద్యసిబ్బంది గేదె నిలబడలేని స్థితిని చూసి తగిన వైద్యం అందజేశారు. దీంతో పలువురు జంతు ప్రేమికులు సకాలంలో స్పందించి మూగ జీవి ప్రాణాలు కాపాడిన బృందాలపై ప్రశంసల వర్షం కురిపించారు.



# నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**




భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం ఖమ్మం పట్టణంలోని బ్యాంకు కాలనీకు చెందిన పోట్ల వంశీకృష్ణ, తన కుటుంబసభ్యులు రూ.1,00,116లు విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# రమణీయం రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం రమణీయంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటి రామస్వరూప్ ఆచార్యులు .. శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**కొత్తగూడెం, ఆగస్టు 24 - ప్రభాతవార్త:**

ఈ నెల 25వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఖమ్మం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన శిబిరం





**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 24 ప్రభాతవార్త:**

ఖమ్మం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో సోషల్ సర్వీస్ వింగ్ ద్వారా దాది ప్రకాష్ మని యొక్క 18వ స్మృతి దివసం సందర్భంగా జాతీయ స్థాయిలో రక్తదాన శిబిరము ఖమ్మం బ్రహ్మకుమారిస్ రామాలయం వీధిలోని స్థానిక సేవా కేంద్రం లో ఏర్పాటు చేయబడింది. 22 నుండి 25 ఆగస్టు వరకు ఈ శిబిరాలు దేశమంతటా వేలాది సంఖ్యలో నిర్వహించబడుతున్నాయి. దాదాపు లక్ష యూనిట్ల రక్తం సేకరించాలని ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం. ఎంతోమంది ప్రమాదాలలో,అనారోగ్యంతో ఉన్నవారికి, క్యాన్సర్ పేషంట్స్ కోసం రక్తం అవసరం ఉంటుంది. అలాంటి వారికి మనం చేయగలిగేటువంటి సహాయం కేవలం రక్తదానం మాత్రమే. రెండు రోజులలో దేశవ్యాప్తంగా 50 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించారు అలాగే ఖమ్మంలో కూడా 24 25 తారీకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది ఇందులో భాగంగా ఇక్కడ తలసేమియా పిల్లలకు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం కోసం ఖమ్మంలో దాదాపు 70 మంది రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో రోటరీ,లయన్స్ క్లబ్ ,రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొని బ్రహ్మకుమారీ సంస్థ సేవలను అభినందించారు అని కార్యక్రమ నిర్వాహకులు రాజయోగిని బ్రహ్మకుమారి అరుణ ఖమ్మం జిల్లా ఇన్చార్జి పేర్కొన్నారు. ఇందులో బి కె రమాదేవి బి కె గీత బ్రహ్మకుమారి కుమారులతో పాటుగా ఎంతోమంది రక్తదాన కార్యక్రమంలో ఉత్సాహంతో పాల్గొన్నారు.




## వైభవంగా పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం

- పురిమళ్ల సునంద సాహిత్య సేవ అద్వితీయం
- ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 24 ప్రభాతవార్త:**



ఖమ్మంలోని ప్రముఖ సాహిత్య సంస్థ పురిమళ్ల ఫౌండేషన్ 7వ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం మంచికంటి మీటింగ్ హాల్‌లో వైభవంగా జరిగింది. నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో బహుమతులకు ఎంపికైన కథల, కవితల పుస్తకాన్ని, బాల కవులు రాసిన కథలు, కవితలతో రూపొందిన సంకలనాన్ని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి, ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ పురిమళ్ల సునంద చేస్తున్న సాహిత్య సేవ అభినందనీయమని, అద్వితీయమని పేర్కొన్నారు. ఏడేళ్లుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వర్ధమాన రచయితలతో పాటు, బాల కవులను, కథకులనూ ప్రోత్సహించడం అభినందించదగ్గ విజయమని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ కవులు రవిమారుత్, ఆనందాచారి, పుప్పాలకృష్ణమూర్తి, ప్రముఖ రచయిత్రులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, విశిష్ట ప్రసంగిస్తూ పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురిళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు చేస్తున్న సేవలను కొనియాడారు. పురిమళ్ల ఫౌండేషన్ ఉద్దేశ్యాన్ని, లక్ష్యాలను వ్యవస్థాపకులు పురిమళ్ల సునంద వివరించారు. కథల, కవితల పుస్తకాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు రాచమల్ల ఉపేందర్ సమీక్షించారు. తొలుత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో సభ ప్రారంభమైంది.

### - పురస్కారాలు ప్రదానం

ప్రతి ఏటా అందచేస్తున్న భోగోజు సముద్రమ్మపురుషోత్తం స్మారక పురస్కారాన్ని ప్రముఖ రచయిత మాల్యశ్రీకి అతిథుల చేతుల మీదుగా అందచేసి సన్మానించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన కథకులకు, కవులకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఆ తర్వాత బాలసాహిత్యంలో రాణించి పోటీల్లో విజేతలకు బాల కవులకు, కథలకు సన్మానం చేశారు. అనంతరం విజేతలు తమ స్పందనలు తెలిపారు. ఈ సభకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, కవయిత్రి తాళ్ళూరి లక్ష్మీ, కవులు దేవేంద్ర, కన్నెగంటి వెంకటయ్య, సయ్యద్ షఫీ, పోతగాని సత్యనారాయణ, కొత్తపల్లి శేషు, కపిల రాంకుమార్, కంచర్ల శ్రీనివాస్, మేడగాని శేషగిరి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఐనాల సైదులు,బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు విక్రయం

- ఉద్యోగ, సహకార సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలకు చక్కటి అవకాశం
- అందుబాటులోని ధరల్లో మధ్యతరగతి ప్రజలకు ఇంటి వసతి
- రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం



**ఖమ్మం, ఆగస్టు 24, ప్రభాత వార్త:**

ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లిలోని అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును ఉన్నది ఉన్నట్లుగా ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో జలజ టౌన్ షిప్ పేరుతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. నిర్మాణానికి అయిన ఖర్చుతోనే ఈ బహుళ అంతస్తుల సముదాయంతో ఉన్న ప్రాజెక్ట్ మొత్తాన్ని లాటరీ ద్వారా కేటాయించనున్నారు. వివిధ సహకార సంఘాలు, ఉద్యోగ సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు, జాయింట్ వెంచర్ల ఇలా గ్రూప్ హౌసింగ్ పథకాలపై ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఇందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ జులై 22 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబరు 8 వ తేదీన లాటరీ విధానంలో కేటాయించనున్నారు. దీంతో ఈ ప్రాజెక్టును గురించి తెలుసుకునేందుకు పలు సంఘాల ప్రతినిధులు ఇతరులు అనేక మంది వస్తున్నారు. సుమారు 9.22 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టులో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు ఉన్నాయి. ఒక్కో ఫ్లోర్ లో 8 ఫ్లాట్లతో ప్రాజెక్టు మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నాయి. వీటి పనులు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి. ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 60 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరై పనులు కొనసాగుతుండటమే కాకుండా, మున్నేరు నదికి సమీపంలో ఉండటం ప్రత్యేక ఆకర్షణతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ప్రాజెక్టు ప్రత్యేకతలని అధికారులు వివరించారు. మంచి వసతులతో మధ్యతరగతి ప్రజలకు, ముఖ్యంగా వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో, నిర్మాణానికి అయిన ఖర్చును మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటూ చదరపు అడుగు ధరను రూ.1150 మాత్రమే నిర్ణయించామని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం తెలిపారు. ఖమ్మం నగరానికి పశ్చిమ వైపున ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని, అంతే కాకుండా కొత్తగా ఏదులాపురం మున్సిపాలిటీగా మారడంతో, పురోభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖమ్మం లోని వివిధ ఉద్యోగ సంఘాలు, సహకార సంఘాలు, ఇతరత్రా స్వచ్ఛంధ సంస్థలు ప్రభుత్వం నామమాత్రపు ధరతోనే అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ టౌన్ షిప్ లో మౌలిక వసతుల కల్పన కూడా జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వీటిపై ఆసక్తి కనపరుస్తూ ప్రాజెక్టు ప్రాంగణంలోనే సమావేశం కూడా నిర్వహించుకున్నారని తెలిపారు. ఇక్కడి భూములు, నిర్మించిన భవనాలపై ఎటువంటి అపోహలు వద్దని మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి పారదర్శకంగా లాటరీ ద్వారానే కేటాయింపులు చేస్తామన్నారు.

# ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లు ఈనెల 30 వరకు గడువు

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 24, ప్రభాతవార్త:**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్ల ఈనెల 30 వరకు గడువు గడువు పొడిగించినట్లు ప్రాంతీయ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ గుగులోతు వీరన్న తెలిపారు. ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఆదివారం జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కోఆర్డినేటర్లు, కౌన్సిలర్లు జాక్స్ ల సంయుక్త సమావేశంలో ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ధర్మానాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని అడ్మిషన్ల ప్రక్రియను వివరించడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా అతి తక్కువ ఫీజులతో బీఏ బీకాం బీఎస్సీ మరియు పీజీ కోర్సులలో అడ్మిషన్లు కల్పిస్తూ అందరిని ప్రయోజకుల్ని చేస్తుందని ఆయన వివరించారు. ఇంటర్, డిప్లమా ఐటిఐ కోర్సులను చేసిన విద్యార్థులు నేరుగా ఆన్లైన్లో అప్లికేషన్లు నింపి సమీప అధ్యయన కేంద్రమునకు వెళ్లి సర్టిఫికెట్లను పరిశీలింప చేసి ట్యూషన్ ఫీజు చెల్లించవలసిందిగా తెలియచేశారు. అదే విధంగా ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కూడా తమ ట్యూషన్ ఫీజులను ఈ నెల 30వ తేదీలోగా చెల్లించాలని తెలియజేశారు. బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సరికొత్త కోర్సులతోపాటు ట్రాన్స్ జెండర్ కోయ చెంచు, కొండ రెడ్డి వంటి వాళ్లకు ఉచిత విద్యను అందిస్తుందని కావున ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అధ్యయన కేంద్రాలు వారికి వివరించి అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ పి సర్వేశ్వరరావు డాక్టర్ బి నాగేశ్వరరావు కౌన్సిలర్లు జార్జ్ రాజ్కుమార్ , రామ్మూర్తి బకాస్ మరియు అప్పారావు జాట్లు రాణి ప్రభాకర్ సాయి రాజేష్ దివ్య ఇబ్రహీం , పలువురు కౌన్సిలర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు రాజేందర్‌పై క్రిమినల్ కేసు నమోదు

**వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**






ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన సంఘటనపై సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌పై భూపాలపల్లి మండల విద్యాధికారి అజ్మీరా దేవ భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ భూపాలపల్లి సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్, ప్రత్యేక అధికారితో విభేదాల కారణంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని హానికర చర్యలకు పాల్పడినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. వివరాల ప్రకారం..ప్రస్తుత ప్రత్యేక అధికారి వెంకట నర్సయ్యపై వ్యక్తిగత విభేదాల కారణంగా సైన్స్ టీచర్ రాజేందర్, పాఠశాల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఆ కుట్రలో భాగంగా, 21/220820 25 అర్ధరాత్రి సమయంలో తాగునీటి ట్యాంక్ లో హానికరమైన పురుగు మందు కలిపినట్లు విద్యార్థులు గమనించి తెలిపారని అన్నారు. దీని వల్ల 11 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, భూపాలపల్లిలో చికిత్స పొందు తున్నారన్నారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన జిల్లా విద్యా అధికారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించా రని తెలిపారు. రాజేందర్ పై భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ నరేష్ కుమార్‌క్రైమ్ నెంబర్.467/2025 యూ/ఎస్ 109బిఎన్ ఎస్ అటెంప్ట్ టు మర్డర్ కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.






## పినపాక ప్రెస్ క్లబ్(అక్రిడేషన్) నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కీసర సుధాకర్రెడ్డి, కట్టా శ్రీనివాసరావు**

పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 24:



పినపాక ప్రెస్ క్లబ్ (అక్రిడేషన్) రిజిస్ట్రేషన్ 118/2022 నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు సనప భరత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక జరిగింది. అక్రిడేషన్ కమిటీ సభ్యుల నిర్ణయం ప్రకారం నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ ఎన్నిక సంవత్సరం పాటు కొనసాగుతుందని కమిటీ సభ్యులు తీర్మానించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా కీసర సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా శ్రీరాం బృహస్పతి, ఉపాధ్యక్షులుగా కట్టా శ్రీనివాసరావు (వార్త), కోశాధికారిగా ముక్కు మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు కిసరి సుధాకర్ రెడ్డి నూతన కమిటీ వివరాలను తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షులు సనప భరత్ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు తోట గంగాధర్, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు బిల్లా నాగేందర్, ప్రెస్ క్లబ్ మానిటరింగ్/ కార్యనిర్వహక అధ్యక్షులు బూర శంకర్, అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి (ప్రజాతంత్ర) ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ బృహస్పతి (నవతెలంగాణ) ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు(వార్త), కోశాధికారి ముక్కు మహేష్ రెడ్డి (సాక్షి) క్రీడలు సాంస్క ృతిక విభాగం గుమాసు శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంఘం మణుగూరు ఏరియా నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :



సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం(ఎస్టీ) మణుగూరు ఏరియా నూతనకమిటీని సీఈఆర్‌క్లబ్ నందు ఎన్నుకున్నట్లు ఆదివారం తెలిపారు. నూతన అధ్యక్షులుగా బానోత్ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పద్దం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ అఖిల్, గౌరవ అధ్యక్షులుగా టి.మధుసూదనరావు, వైస్ ప్రెసిడెంట్లుగా వినోద్‌కుమార్, భూక్యా రాములు, జి.రత్నం, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా డి.కృష్ణ, గుగులోత్ రమేష్, మూడ్ వెంకటేష్, తోలెం రఘు, బ్రాంచి సెక్రెటరీలుగా సున్నం మహేష్, ఎల్.మంగి, సీహెచ్.స్వప్న, పద్దం అనుష, కోశాధికారిగా భూక్యా శ్రావణి, ఉపకోశాధికారిగా పి.శ్రావణి, ఎగ్జిగ్యూటీవ్ మెంబర్లుగా భూక్యా స్వరూప, సున్నం స్వరూపలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ నూతనకమిటీని రాష్ట్ర అధ్యక్షులు గోళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తిల నాయకత్వంలో గౌరవఅధ్యక్షులు మాలోత్ మాణిక్‌రాం, సెంట్రల్ ట్రెజరర్ పి.ప్రశాంత్, సెంట్రల్ వైస్‌ప్రెసిడెంట్ ఎం.కరుణాకర్ పర్యవేక్షణలో నూతనకమిటీ ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ సాయిపవన్, బొర్రా రాంబాబు, వాంకుడోత్ శివ, మాలోత్ మాణిక్‌రాం తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజించాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు24 :



మొల్ల స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పూజించాలంటూ మణుగూరులో ఆదివారం ప్రచారం నిర్వహించారు. తొలుత ప్రచార కరపత్రాలను కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీరం సుధాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మొల్ల స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్‌రావు, సభ్యులు రమణ, నాగమణి, అమీన, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూట్యూబ్ న్యూస్‌ఛానల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా పులిపాటి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు24 :



తెలంగాణ యూట్యూబ్ న్యూస్ ఛానల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా పులిపాటి పాపారావును ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాద్ ఈస్ట్‌మారేడ్‌పల్లిలో జరిగిన తెలంగాణ యూట్యూబ్ న్యూస్ ఛానల్ అసోసియేషన్ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా పులిపాటి పాపారావును ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జయగణేష్, ఉపాధ్యక్షులు ఫస్టియోద్దీన్, కల్పన, పి.శ్రీనివాస్, రామటెంకి శ్రీనివాస్, కొమరయ్య, నర్సిరెడ్డి, కర్రె నరేందర్, వేణుగోపాల్, ఎండీ గౌస్‌పాష, శ్రీకాంత్, హబిల్‌పాష తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరంకు ఘననివాళి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :** భారతకమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్గొండ మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి భౌతికకాయానికి ఆదివారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో అంతిమదర్శనం కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియజేసి ఆత్మకు శాంతి చూకూరాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైన్ విధానం రద్దుచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు24 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో నాన్ సివిల్ ద్వారా పనులు చేస్తున్న కార్మికులకు ఫైన్‌విధానం రద్దుచేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) మణుగూరుఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌ను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాన్ సివిల్ కాంట్రాక్టు కార్మికులకు దేశవ్యాప్త సమ్మె కాలానికి ఫైన్ విధానం తక్షణమే రద్దు చేయాలన్నారు. గత నెల 9న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న కార్మికులకు పెనాల్టీ వేయడం జరిగిందని అట్టి పెనాల్టీని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అదెర్ల సురేందర్, శనిగారపు కుమారస్వామి, అవినాష్, ప్రవీణ్, రవి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాగ్రామాన ఎంసిసిపిఐయు పార్టీని బలోపేతం చేయాలి

**దుగ్గొండి,ఆగస్టు 24,ప్రభాతవార్త**




గ్రామాగ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.మండలంలోని గిర్నిబావి జిఆర్‌బి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వచ్చే వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీకి సిద్ధం కావాలన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామాల్లో పేరుకు పోయిన స్థానిక సమస్యలపై పోరాటాలను నిర్వహించి ప్రభుత్వ యంత్రాంగానికి కనువిప్పు కలిగించాలన్నారు.గ్రామాల్లో స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించలేకపోవడం వల్ల సమస్యలు పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థానిక సంస్థలకు ప్రభుత్వం కనీస నిధులు కూడా విడుదల చేయడం లేదన్నారు.గ్రామల్లో పేరుకు పోయిన సమస్యలను గుర్తించి పరిష్కరం చేపట్టాలన్నారు.సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు.అనంతరం సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి అమరజీవి సురవరం సుధాకర్‌రెడ్డ మృతికి మౌనం పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంగతి మల్లికార్జున్,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య ,డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, మండల సహాయ కార్యదర్శి ఎల్లబోయిన రాజు, మండల నాయకులు కటికే జమున, బుడిమే సురేందర్,బత్తిని కుమారస్వామి, గీసపాక కొమురయ్య, గాంధీ కుమారస్వామి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్ధానాలను నేరవేర్చడంలో పాలకులు విఫలం

**దుగ్గొండి,ఆగస్టు 24,ప్రభాతవార్త**



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నేరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు ఆదివారం పెద్ది సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి జరిగిందన్నారు.యువతను మోసం చేసిన పాలకులకు రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు.రోడ్లను రద్దుచేసి గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు.రైతుల యూరియా కష్టలను తీర్చాలేని అసమర్థత ప్రభుత్వం అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని మండలంలోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేశారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామల్లో అభివృద్ధి శూన్యమన్నారు.పార్టీలో చేరిన వారు కొల్లూరి రాజు, మాజీ ఉప సర్పంచ్ భట్టు అరుణ రవిలతో పాటు మరికొంతమంది చేరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్, మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, నాయకులు మెరుగు రాంబాబు, కామిశెట్టి ప్రశాంత్, శోభన్‌బాబు, మోర్తాల రాజు, భాషం పోశాలు, తొగరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2న చలో కొత్తగూడెం

**భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త**



సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 2న చలో కొత్తగూడెం కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడిదల సమ్మయ్య కోరారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల నుండి 35 శాతం వాటాను కార్మికులకు ప్రకటించి తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పని నుంచి మినహాయింపు ఇవ్వాలని నూతన బొగ్గు గనులను చేపట్టడం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని కోరారు. సింగరేణి గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో దశల వారి పోరాట కార్యక్రమాలను చేపట్టనున్నట్లు బడితల సమ్మయ్య వెల్లడించారు.

# సురవరం సుధాకర్‌రెడ్డి మరణం పార్టీకి తీరనిలోటు

**రఘునాథపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :**



సిపిఐ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యుడు సురవరం సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో మరణించడం సిపిఐపార్టీకి తీరనిలోటు అని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, సిపిఐ మండలకార్యదర్శి కావటి యాదగిరి అన్నారు. ఆదివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో సిపిఐపార్టీ మండలసహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం అధ్యక్షతన కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మరణంపట్ల ఏర్పాటు చేసిన సంతాప సభలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి పాల్గొని సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ జాతీయ నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసి ప్రజలకోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్పయోధుడు అని అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సభ్యులు మడికంటి సోమన్న, దామెర అబ్బయ్య, సాదం అశోక్, పసుల దానియేలు, గొంగళ్ల వెంకటయ్య, నాల్కపల్లి దయాకర్, గుండే సుధాకర్, వేల్పుల ప్రవీణ్, భాషపాక ఏలియా, కందుకూరి శోభన్‌బాబు, బాషపాక లత పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో శ్రీమద్ భగవద్గీత శిక్షణ తరగతులు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**

కేంద్రంలోని ధరూర్ క్యాంపు శ్రీ కోదండ రామాలయంలో గత పది రోజులుగా ఎంతో వైభవంగా జరుగుతున్న శ్రీమద్ భగవద్గీత శిక్షణ తరగతుల ముగింపు ఉత్సవం ఎంతో ఘనంగా జరి గింది. గాయత్రి పరివార్ నిర్వా హకులు శ్రీ వేముల రాంరెడ్డి భగవద్గీత శ్లోకాలను వాటి తాత్పర్యాలను హృదయాలకు హత్తుకునేలా చెబుతున్న తీరు శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. భగవద్గీత శిక్షణ తరగతుల తో పాటు రామ్ రెడ్డి గారు మరెన్నో విషయాలను ఈ శిక్షణ తరగతులలో కళ్లకు కట్టినట్టు వివరించారు. ఈనాటి కార్యక్రమంలో ఆచార్యులు వేముల రాంరెడ్డి 17వ అధ్యాయం లోని శ్రద్ధా త్రయ విభాగం గురించి చెబుతుంటే, రోతలు మంత్ర ముగ్ధులయి వినడం కనిపించింది. ఈ నాటి కార్య క్రమం లో వూట్కూరి మాధవ రెడ్డి, బోయినపల్లి భరతే శ్వరరావు, ఎల్లాల రాజేశ్వర్ రెడ్డి, కొండపల్లి హరిప్రియ, ఒరుగొండ సునీల, ఏడ పెల్లి దేవారెడ్డి,తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సెప్టెంబర్ 7న హైద్రాబాద్‌లో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి: ఇఫ్ట్

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:**



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 17 న నిర్వహించే రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ ఆదివారం సందర్భంగా నిర్వహించినటువంటి సమావేశంలో ఇఫ్ట్ నాయకులు ఎంబి రాసుద్దీన్, సారంగపాణి కొండపల్లి శ్రీనులు పాల్గొని మాట్లాడుతూ, సింగరేణిలో సుమారు 32,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెరుగుదల,చట్టబద్ధహక్కులు,లాభాల వాటలో 15 చెల్లించాలని తదితర సమస్యలపై సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ 202425 సంవత్సరం వార్షిక లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు 15 శాతం లాభాల బోనస్ ప్రకటించాలని కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై సెప్టెంబర్ 7న హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు సదస్సు ను జయప్రదం చేయాలని కార్మిక వర్గాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ సదస్సు కు ఐ ఎఫ్ టి యు జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ అపర్ణ(ఢిల్లీ) కామ్రేడ్ బాలన్ ఐ ఎఫ్ టి యు జాతీయ నాయకులు( కర్ణాటక హైకోర్టు న్యాయవాది, ఐఎఫ్టియు జాతీయ ప్రధానకార్యదర్శి టి. శ్రీనివాస్,ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు సాధినేని వెంకటేశ్వరరావు తదితరులుహాజరై ప్రసంగిస్తారని అన్నారు.

# కొత్తగూడెంలో 2కే రన్

**కొత్తగూడెం, ఆగస్టు 24 – ప్రభాతవార్త:**



ఈ నెల 29వ తేదీన జరగనున్న జాతీయ క్రీడా దినోత్సవం సంబురాల్లో భాగంగా 2కే రన్‌ను నిర్వహించారు. ఈ రన్‌ను జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ వరకు ఈ రన్ నిర్వహించారు. క్రీడల పట్ల ప్రజలకు అవగాహన అనగా క్రీడల్లో పాల్గొనడం ద్వారా జరిగే మంచి, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేసుకోవడం ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు, సెల్ఫోన్‌కు బానిసలు కాకుండా శారీరక శ్రమ ద్వారా మంచి ఆరోగ్యం, క్రీడా స్ఫూర్తి గెలుపోటములు, పోరాట పటిమను ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు ఈ రన్‌లో పాల్గొన్నారు.



# ప్రజల గొంతుక నాయకులే...సమస్యలు పరిష్కార బాధ్యత వారిదే

## సమస్యలపై గ్రామస్తులు గళం

దమ్మపేట రూరల్ ఆగష్టు 24 ప్రభాతవార్త



:ప్రజల గొంతుక నాయకులేనని ప్రజా సమస్యల బాధ్యత వారిదే అని గ్రామస్తులు అన్నారు. ఆదివారం గ్రామ పెద్దలు, యువత గ్రామంలోని డ్రైనేజీ, పారిశుద్ధం, జూనియర్ కళాశాల, సీసీ రోడ్లు, బస్టాండ్ లో పెట్రోల్ బంకు నిర్మాణం వంటి ప్రధానమైన సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ అన్ని రాజకీయ పక్షాలు ప్రజాపక్షన నిలబడాలని ప్రజా సమస్యలు వచ్చినప్పుడు వారు పరిష్కరించాలని ప్రజలు రాలేదని ఊరుకుంటే సరిపోదు అన్నారు. నాయకులుగా వారిని గెలిపిస్తే మండల కేంద్రంలో బస్టాండును నామరూపాలు లేకుండా చేస్తున్నారని, ప్రతిపక్షం నాకెందుకులే అని చేతులెత్తేసిందని ఇలా ఎవరికి వారే పనిచేస్తే రేపు వచ్చే ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారని మండిపడ్డారు. బస్టాండ్ ప్రాంతంలో పెట్రోల్ బంకు నిర్మాణానికి వ్యతిరేకంగా గ్రామం రిలే నిరాహార దీక్షలు, స్వచ్ఛందంగా బంధు నిర్వహించి మద్దతు తెలిపితే పట్టినట్లు అధికార, ప్రతిపక్ష నాయకులు బంకు నిర్మాణానికి చేయూతనిచ్చారే కానీ ప్రజలలో వ్యతిరేకతను గుర్తించి బంకు నిర్మాణాన్ని ఆపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బంకు నిర్మాణం కోసం గ్రామస్తులందరూ ఒక తాటిపై కొచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. బస్టాండ్ లో బంకు ఆపటానికి కోర్టు మెట్లు ఎక్కడానికైనా సిద్ధంగా ఉన్నామని తాడోపేడో తేల్చుకుంటామని గ్రామ ప్రజలు తెలిపారు. ఊళ్లో గ్రంథాలయం, డ్రైనేజీ సమస్య, ఇళ్లపై కరెంటు వైర్లు, జూనియర్ కళాశాల కోసం గ్రామస్తులు కలిసి పోరాడాలని వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పోరాడితేనే సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం, నాయకులు, అధికారులు పనిచేస్తారని ప్రతి ఒక్కరిలో చైతన్యాన్ని నింపి గ్రామ సమస్యలకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. గత రెండు సంవత్సరాలుగా పంచాయితీ పాలకమండలి లేకపోవడం ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని కనీసం వర్షాకాలంలో బ్లీచింగ్, దోమల నివారణకు ఫాగింగ్, డ్రైనేజీ క్లీన్, వాటర్ ట్యాంకుల శుభ్రత వంటి కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు నిర్వహించలేదని దీనితో గ్రామంలో, జ్వరాలు, జలుబు, ఒళ్ళు నొప్పులు వంటి పలు సమస్యలు చుట్టుముట్టి ప్రజల ఆసుపత్రులు చుట్టూ తిరుగుతున్నారని దుయ్యబట్టారు. గ్రామ అభివృద్ధి కొరకు ప్రజలందరూ ఒకే మాట పై నిలబడి అభివృద్ధి చేస్తానన్న నాయకులకే ఓటేయాలని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునే నాయకుడు మనకు అవసరం లేదని దీనిపై మరో సమావేశం పెట్టి నిర్ణయం తీసుకుందామని తెలిపారు. సమస్యలపై పోరాటానికి ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నామని ఆ కమిటీ అన్ని సమస్యలపై అధికారులను, రాజకీయ నాయకులను కలిసి పరిష్కార దిశగా పని చేస్తుందని తెలిపారు. వార్డు సభ్యుడైన, సర్పంచ్ అయినా, ఎమ్మెల్యే అయినా, ప్రతిపక్ష నాయకులైన ప్రజల కోసం పనిచేయాలని దాని ద్వారానే గ్రామల అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. ఇప్పటికైనా చైతన్యం వచ్చి సమస్యలపై సమావేశం ఏర్పాటు చేయడంసంతోషదగ్గ విషయం అన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా గ్రామంలో సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. అలాగే గ్రామంలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని, రైతు బజార్ ను ఏర్పాటు చేసుకోవాలని దీనికి ఎమ్మెల్యేలు, అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించాలని తెలిపారు. ప్రస్తుతానికి తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇది నేటి నుంచి పనిచేస్తుందని ప్రజలందరూ కలిసి పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే రాంజీ కుంట ఆక్రమణకు గురైందని దాన్ని వెలికి తీయాలన్నారు. ప్రధాన రహదారి ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాడ లక్ష్మీనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, పసుమర్తి మురళి, పగడాల రాంబాబు, చిన్న శెట్టి గోపి, గాజు బోయిన యేసు, ఎండి వలీ బాషా, ఎస్.కె రహీం, నల్లగట్ల సత్యంబాబు, యార్లగడ్డ మణికంఠ, యార్లగడ్డ శ్రీను, సుంకి పాక ధర్మ, గ్రామ యువత, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# చదువుకుందా రండి "ఉల్లాస్"మ్ గా

## జిల్లా వ్యాప్తంగా నేడు శిక్షణ కార్యక్రమాలు

అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 24 ప్రభాతవార్త:

గ్రామాల్లో ఉన్న నిరక్షరాశ్యులను అక్షరాశ్యులుగా తీర్చిదిద్దేందుకు నవభారతసాక్షరతా కార్యక్రమంలో భాగంగా మూడు శాఖల సమన్వయ సహకారంతో ఉల్లాస్ అనేకార్యక్రమాన్ని నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఈకార్యక్రమంలో మొదటి దశ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలాల్లోనేడు నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు సిద్ధం చేశారు. సెర్ప్ శాఖలోని విఓఎలతో ఇటీవల కాలంలో అన్ని గ్రామాల్లో నిరక్షరాశ్యులకుసంబంధించి సర్వే నిర్వహించారు. వీరిని అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకుగ్రామాల్లో 10వ తరగతి, ఇంటర్ అంతకన్న ఎక్కువ విద్యార్హతలు చదువుకున్నవారిని విద్యా వాలంటీర్లుగా గుర్తించి ప్రతి పదిమంది నిరక్షరాశ్యులనుఅక్షరాశులుగా తీర్చేందుకు ఒక వాలంటీర్లను కేటాయిస్తారు. ఇందులో భాగంగా చదువుకుందాం రండి. చదువు నేర్పుదాం పదండి.. అనే నినాదంతోసాగే ఈ ఉల్లాస్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన 38,110మంది నిరక్షరాశ్యులను అక్షరాశ్యులుగా మార్చేందుకు 3810 మంది వాలంటీర్లనుఎంపికచేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకు గాను మొదట విడుదల అన్ని మండలాల్లోప్రతి పంచాయితీకి ఒక ఉపాధ్యాయుడు ఒక విఓఎ ను ఎంపిక చేసి నేటి శిక్షణాకార్యక్రమానికి పంపవలసి ఉంటుంది రెండో విడతగా ఎంపిక చేసిన వాలంటీర్లకుగ్రామస్థాయి విఓఎలకు ఈనెల 28వ తేదీ గ్రామస్థాయిలో శిక్షణనిర్వహించబడుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగాజరిగే ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వరావుపేట మండలంలోని గుర్తించబడిన 2,700మంది నిరక్షరాశ్యులను అక్షరాశ్యులుగా తీర్చిదిద్దెందుకు 270 మంది విద్యవాలంటీర్లు గుర్తించారు. వీరికి ఈనెల 28వ తేదీన పంచాయితీ హెడ్క్వార్టర్ల లోని పాఠశాలలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నిమండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు పేర్కొన్నారు.

# వైభవంగా అభిషేకములు, అర్చనలు

మేళ్లచెరువు ఆగష్టు 24 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆ లయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో ఆదివారం పాలాభిషేకములు, అర్చనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకట నారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## ఘనంగా వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవం



దమ్మపేట రూరల్ ఆగష్టు 24 ప్రభాతవార్త :

మండల పరిధిలోని మండలపల్లి సాయిబాబా ఆలయంలో వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఓం నారాయణ, ఆదినారాయణ నామాలను చదివారు. భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమం అనంతరం సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## పేట మున్సిపాలిటీలో దోమల నివారణ చర్యలు



అశ్వారావుపేట రూరల్, ఆగష్టు 24 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణ చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమీషనర్ నాగరాజు ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని పలువీధులలో నిల్వ ఉన్న మురికి గుంతలలో, నీటి నిల్వల ప్రాంతాల్లో దోమలువిజృంభించకుండా ఆయిల్‌బాల్స్ ను వేశారు. మున్సిపల్ సిబ్బంది పట్టణంలోగుర్తించిన ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేయడం జరిగింది.

## రైతాంగ సమస్యలపై నేడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

దమ్మపేట, ఆగష్టు 24 ప్రభాతవార్త:



రైతు సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, యూరియా సరఫరా నిరంతరాయంగాఅందించాలని డిమాండ్ చేస్తూ నేడు అనగా సోమవారం బిఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయం వద్ద ధర్నా, వినతిపత్రాలు అందజేయనున్నట్లుమండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి దొడ్డ రమేష్ పేర్కొన్నారు. ఆదివారం ప్రకటనలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యేమెచ్చా నాగేశ్వరరావుల ఆదేశాల మేరకు స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం వద్దఉదయం 10.30కి ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కావున మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు, రైతులుపాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# సీతారామ ప్రాజెక్ట్ పై ప్రభుత్వాల నిర్లక్ష్యం

### నానో యూరియా ను ప్రోత్సాహించేందుకే యూరియా సరఫరా లో కోత
### రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించాలి

*కారేపల్లి ఆగష్టు 24 ప్రభాతవార్త :*

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల సాగు భూముల కు నీరు అందించే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం లో ప్రభుత్వాలు ఇరవై సంవత్సరాల నుంచి తీవ్ర నిరక్ష ్యం చేస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపు లో రైతు సదస్సులో రాంబాబు మాట్లాడుతూ 2000 సంవత్సరం నుంచి మూడు వరుస వ్యవసాయ సీజన్లలో వచ్చిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో, ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు కూడా బీడు గా మారిన నేపథ్యంలో ఖమ్మం జిల్లా సాగు కు గోదావరి జలాలు తరలింపు మాత్రమే పరిష్కారం అని 2003 లో ఖమ్మం పార్లమెంట్ మాజీ



సభ్యులు తమ్మినేని వీరభద్రం గోదావరి జలాలు సాధన మహా ప్రస్థానం పాదయాత్ర నిర్వహించారు అని గుర్తు చేశారు. రాష్ట్రం లో 2004 లో అధికారం లోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 2025 డిసెంబర్ 31 దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన నేటికీ పూర్తి చేయుడంలేద న్నారు. 2016 కేసిఆర్ నాయకత్వం లో ప్రభుత్వం రిడిజైన్ పేరు తో మార్పు చేసి సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ జూలూరుపాడు మండలం చివరి వరకు పూర్తి చేసింది అని, తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయింపులు లేకపోవడం తో పనులు కొనసాగడం లేదని అన్నారు . గోదావరి జలాలు పాలేరు కు అనుసంధానం చేయడం తోపాటు కామేపల్లి, కారేపల్లి మండలాల పరిధిలో సాగు భూములు కు నీరు అందించాలని, సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయాలి అని రైతు ఉద్యమం చేస్తామని అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం ముందుకు జరగడం, ఇతర పంటలు సాగు తగ్గి పత్తి సాగు పెరగడం, కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా లో కోత పెట్టడం వల్ల తెలంగాణ రాష్ట్రం లో తీవ్ర యూరియా కొరత ఏర్పడింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో ఉన్న రామగుండం యూరియా ఉత్పత్తి పరిశ్రమ ఎందుకు నెల రోజుల నుంచి మూసి వేసి తెలంగాణ కు వచ్చే యూరియా వాటా రాకుండా చేశారు అని , రైతుల ఆవేదన అర్ధం చేసుకోకుండా మంత్రులు యూరియా సమస్యల రాజకీయ పార్టీ ల సృష్టి అంటూ ప్రకటనలు చేయడం సహేతుకం కాద న్నారు. రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే. నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు కరపటి సీతారామయ్య, కరపటి లక్ష ్మయ్య, మాజీ సర్పంచ్ రాంబాయమ్మ, ధనమ్మ, వెంకన్న, శ్రీనివాసరావు, రవి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలి

### కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్ఎంపీల సమరం...

*కారేపల్లి,ఆగష్టు 24: ప్రభాతవార్త*

గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల నాగేశ్వరావు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సింగరేణిమండల కేంద్రంలో ఆదివారం ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అనంతారపు వెంకటాచారితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైయస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ ఆసుపత్రులలో 1000 గంటలు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు జారీ చేయలేదన్నారు. వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ వైద్యులను పారా మెడికల్ బోర్డు కింద తీసుకొని శిక్షణ ఇచ్చేందుకు ప్రతి



ఒక్కరి నుండి రూ.200లను డిడి కట్టించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది గ్రామీణ వైద్యులు ఉన్నట్లు పేర్కొన్నారు. అనునిత్యం గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవ అందిస్తున్న గ్రామీణ వైద్యులకు రక్షణ కరువైందన్నారు. దశాబ్దాల కాలంగా మారుమూల గ్రామాలలో ప్రజలతో మమేకమై అనుభవజ్ఞులైన గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం అందిస్తున్నారన్నారు. గ్రామీణ వైద్యులు సకాలంలో స్పందించి అత్యవసర వైద్యం అవసరం ఉన్న వారిని సమీప పట్టణాల్లో గల ప్రధాన ఆసుపత్రులకు(అర్హత కలిగిన వైద్యుల వద్దకు)తరలించి అనేకమంది ప్రాణాలను కాపాడగలుగుతున్నారన్నారు. కొంతమంది వేధింపుల కారణంగా గ్రామాలలో ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం చేయడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మరికొద్ది రోజుల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీలు అందిస్తున్న ప్రాథమిక సేవలపై కనువిప్పు కల్పించుటకు ధర్నా చేసేందుకు కార్యచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆర్ఎంపీలు లేకుంటే గ్రామాలలో ప్రజలు అనేక రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడతారని గ్రామీణ వైద్యులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ వైద్యుల సేవలను గుర్తించి స్థానికంగా వారికి ఎటువంటి హాని కలగకుండా రక్షణ కల్పించాలని కోరారు. అదేవిధంగా గ్రామీణ వైద్యులు తమ అర్హతకు మించి వైద్యం చేయరాదని సూచించారు.

# కమ్యూనిస్టు విప్లవ శిఖరయోధుడు.. సురవరం

*కొణిజర్ల ఆగస్టు24 ప్రభాత వార్త*

సురవరం సుధాకర్ రెడ్డి ఓ గొప్ప కమ్యూనిస్టు విప్లవ శిఖరయోధుడు అని భారత కమ్యూనిస్టు పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు అన్నారు. కామ్రేడ్ సుధాకర్ రెడ్డి సంతాప సభను ఆదివారం తనికెళ్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో, గ్రామ శాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి సంతాప సభలో గడల భాస్కర్ రావు మాట్లాడుతు భావితరాల ఆదర్శ కమ్యూనిస్టు సురవరం సుధాకర్ రెడ్డి పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే తరగతి గదిలో నల్ల బోర్డులు , సుద్ధముక్కలు ఏర్పాటు చేయాలని , ఉపాధ్యాయులు బోధించడానికి అవి అత్యవసరమని ఆనాడే ఎలుగెత్తి సమస్యలపై పోరాటం ప్రారంభించాడని, దాని ఫలితంగా జిల్లా రాష్ట్ర విద్యాశాఖలు



స్పందించి వెంటనే పాఠశాలల్లో నల్ల బోర్డులు, సుద్ద ముక్కలు ఏర్పాటు చేశారని తెలిపారు . పువ్వు పుట్టగానే పరిమళించినట్లుగా సుధాకర్ రెడ్డి చిన్నప్పటినుండే సామాజిక సమస్యల పట్ల స్పందించే వారిని, పేదలు ఎదుర్కొంటున్న బాధల పట్ల మానవతా హృదయంతో చలించిపోయి వారికి వెన్నుదండిగా ఉండటానికి అరుణ పతాకాన్ని చేపట్టాడని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ , ఏ ఐ వై ఎఫ్ ,విద్యార్థి యువజన సమాఖ్యలలో చేరి జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కాబడ్డారని అన్నారు. ఆ తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఎత్తుకొని పార్టీ రాష్ట్ర , జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిని కూడా చేపట్టాడని అన్నారు. నల్గొండ లోకసభ సభ్యునిగా ప్రజా సమస్యలపై గళ మెత్తాడని , జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టం చేయడానికి సుధాకర్ రెడ్డి పాత్ర మరువలేనిది అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు గడల సీతారామయ్య, పివి రావు పొట్లపల్లి సీతారాములు , బాస నాగరాజు , బానోత్ రామయ్య , వీరయ్య, గుమ్మిడేల్లి సైదారావు , పసుమర్తి శంకర్ రావు , సత్యం , పెదమల్ల రత్తమయ్య , అంజయ్య, అన్నారపు వెంకయ్య , మలిశెట్టి శ్రీనివాసరావు సంతాన సభలో పాల్గొని సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.




### యువజన కాంగ్రెస్ మండల నాయకులు చిన్నబాబు మృతి





*కామేపల్లి,ఆగష్టు 24 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామా నికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు శివరాత్రి చిన్నబాబు (24) శనివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఆదివా రం సందర్శించి కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. చిన్న బాబు మృతి తీరని లోటు అని, వారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. గ్రామంలో అంతిమయాత్ర భారీగా కొనసా గింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నా యకులు మద్దినేని రమేష్ బాబు, మండ ల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్య నారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబో తు గోపిరెడ్డి, భానోత్ నరసింహ నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్లా మల్ల య్య, సీనియర్ పార్టీ నాయకులు జక్కం పూడి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్ల వేణు, కొండా యిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియా కుల హనుమంతరావు, నాయకులు శీలం పుల్లయ్య, చల్లా పెద్ద మల్లయ్య, బండి ఉపేందర్, బత్తుల వీరబాబు, డేరంగుల తిరపయ్య, తురక బిక్షం, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ముచ్చర్ల లో విద్యుత్ ఘాతంతో రెండు ఆవులు మృతి



*ౡకామేపల్లి, ఆగష్టు 24 ప్రభాత వార్త :*

మేత కోసం పంట చేల వైపు వెళ్లిన రెండు ఆవులు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు ఇలా ఉన్నాయి. రైతులు బత్తుల ఐలయ్య, బాడిశా మల్లయ్యకు చెందిన దుక్కిటావులు మేతకు వెళ్లిన సమయంలో అప్పటికే తెగి పడిపోయి ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందాయి. ఒక్కొక్క ఆవు రూ. 80,000 విలువగలవని బాధిత రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. విద్యుత్ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

### లాల్య తండాలో ముమ్మరంగా ఫాగింగ్

*కామేపల్లి,ఆగష్టు 24 ప్రభాతవార్త:*

లాల్య తండాలో ఆదివారం రాత్రి ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు. ఎంపీడీవో జీ.రవీందర్, ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ స్పె షల్ ఆఫీసర్ బి.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి విక్రమ్ సారథ్యంలో పంచాయతీ సిబ్బంది దోమల నివారణకు గాను ఫాగింగ్ నిర్వ హించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీరు నిల్వ ఉండ కుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. తాజా ఆహార పదార్థాలను తీసుకోవా లని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి విక్రమ్ కోరారు. ఈ కార్యక్రమంలో భూక్యా శ్రీరాములు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు ఎర్ర సూర్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి



*వేంసూర్, ఆగస్టు 24, (ప్రభాతవార్త):*

పీడిత ప్రజల ఉద్యమానికి వామపక్ష ఐక్యతకు సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటు అని,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు.ఆదివారం రోజు మర్లపాడు లో సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ మిట్టపల్లి సత్యవతి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ లో ప్రారంభమైన ఆయన విద్యార్థి ఉద్యమం యువజన సమాఖ్య ఆల్ ఇండియా కార్యదర్శిగా మరియు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా నల్లగొండ పార్లమెంటు సభ్యుడుగా రెండుసార్లు గెలిపొందారు.పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా దేశంలో జరుగుతున్న అనేక పీడిత తాడిత ఉద్యమాలకు నాయకత్వం వహించి రైతులు వ్యవసాయ కూలీలు,కార్మికులు కష్టజీవుల కోసం తన విశ్వాస వరకు జీవించిన ఎర్ర సూర్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని దండు ఆదినారాయణ కొనియాడారు.దేశంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి వామపక్ష ఐక్యతకు ఎంతో కృషి చేశారని ఆయన మరణం కమ్యూనిస్టు శ్రేణులకు పీడిత ప్రజల కు వామపక్ష ఉద్యమానికి,తీరని లోటు అని ఆయన మరణంతో దేశం ఒక అసమాన్య నాయకుడిని కోల్పోయిందని,దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలపై ఎన్నో ఉద్యమాలకు రూపకల్పన చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో కమ్యూనిస్టు పార్టీని ముందు ఉంచడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్.రంజాన్ బి,వేంసూరు మండల సహాయ కార్యదర్శి కిన్నెర. మారయ్య, వేంసూర్ శాఖ కార్యదర్శి షేక్.లాల్ మహమ్మద్, ఏఐవైయఫ్ నాయకులు ఎస్కె.హమీద్, ఏఐటీయూసీ నాయకులు పిల్లి. బుచ్చాలు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వరావు, కర్రి రాజమ్మ, సామ్రాజ్యం, సూరమ్మ, రాధమ్మ, పిల్లి .కోటయ్య, నాగమణి, మల్లమ్మ, జయమ్మ, సీతామహాలక్ష్మి, అప్పారావు, మేరీ, వసంత, ఇందిరా, కృష్ణ, రాంబాబు, శేషమ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో బీసీలదే కీలక పాత్ర...

## - భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి..



*సత్తుపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త) :*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో బీసీలు కీలక పాత్ర పోషించారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ సుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు సత్తుపల్లిలోని బీసీ సంఘ కార్యాలయంలో బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్నుమర్యాదపూర్వకంగా ఆదివారం కలుసుకున్నారు. గ్రంథాలయం చైర్మన్ ఎన్నిక తరువాత తొలిసారిగా తన సంఘ కార్యాలయానికి వచ్చినందుకు శ్రీనివాస్ కమిటీ సభ్యులతో కలిసి గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబును శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్య కార్యకర్తలతో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలు ముఖ్య భూమిక పోషించారని గత బి ఆర్ యస్ ప్రభుత్వం బీసీ సమాజాన్ని మోసం చేసి బీసీ నాయకత్వాన్ని అణిచివేసిందని దానితో తిరగబడ్డ తెలంగాణ బీసీ సమాజం బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసిందని వారు తెలిపారు. గత ఎన్నికలలో నారాయణవరపు శ్రీనివాస్ నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలు కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేశాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం చెర్మన్ పసుపు లేటి వీరబాబు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బీసీ ల పట్ల 42 రిజర్వేషన్ కోసం చేస్తున్న పోరాటాని బీసీ సమాజం మరిచిపోదు అని దానితో పాటుగా కాంగ్రెస్ పార్టీ గెలువు లో కీలకం గా పనిచేసిన బీసీ నాయకత్వానికి ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీద ఉంది అని వారుగుర్తుచేశారు.ఈకార్యక్రమం లోజిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, యువజన సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మరీదు ప్రసాద్, రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు విరివాడ నాగభూషణం, మోతె సుధాకర్, దుస్సా వెంకటేశ్వర్లు, తిన్నవల్లి రంగారావు,నాంచారి, గౌతమ్ తో పాటుగా వివిధసంఘాల నాయకులుఉన్నారు.

# డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి...

## - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట



*సత్తుపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త) :*

ఆరోగ్యాలను జీవితాలను సర్వనాశనం చేసే డగ్స్ మత్తు పదార్థాల పట్ల యువత దూరంగా ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ యువతకు పిలుపునిచ్చారు. యువసేవ సమితి ఎనిమిద వ యానివర్సరీ సందర్భంగా సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం ఆదివారంనిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువ సేవా సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు, పుట్ట నితిన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మట్టా దయానంద మాట్లాడుతూ తెలియని వయసులో ఈ డ్రగ్స్ కి అలవాటు పడటం వల్ల వారి ఆరోగ్యాలు నాశనం అవటమే గాక ఆ కుటుంబాలు కూడా సర్వనాశనం అవుతున్న సంఘటనలో చూస్తున్నామని ఆయన అన్నారు. డ్రగ్స్ అమ్ముతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రభుత్వం కూడా దీనిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని డాక్టర్ మట్ట అన్నారు. సత్తుపల్లి ఏంసూరు, ఎస్సైలు ప్రదీప్,కవిత, లు డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడుతున్న వారిని ఎంతటి వారైనా ఊపేక్షించేది లేదని అన్నారు. స్నేహితుల ప్రభావం వల్ల చాలామంది ఈ డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలయి ఆరోగ్యాలతో పాటు జీవితాలను కూడా సర్వనాశనం చేసుకుంటున్నారని ఎస్ఐ లు అన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ నుంచి విచ్చేసిన నకిరికంటి వెంకట కళాకారుల టీం డ్రగ్స్, చదువు మీద విద్యార్థులను విద్యార్థులకు అవగాహన కలిగించారు.డ్రగ్ రియాబిటేషన్ సెంటర్ గోపి రెడ్డి, విద్యార్థులకు విద్యార్థుల మీద డ్రగ్స్ ప్రభావం తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, యువసేవ సమితి యానివర్సరీ ఇంచార్జ్ ఈదుల ప్రిన్స్, ఎండి కమల్ పాషా యువ సేవా సమితి డైరెక్టర్ నరేష్ కుమార్ నాయుడు, తన్నీరు మురళి, దుర్గాప్రసాద్, సాయికుమార్, రామ్ నరేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణారెడ్డిని ఓదార్చిన మంత్రి తుమ్మల

*తల్లాడ, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :*

ఇటీవల అనారోగ్యంతో మాజీ ఎంపిటిసి వేమిరెడ్డి రామతులశమ్మ మృతిచెందగా ఆదివారం వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృష్ణారెడ్డి ఇంటికి వెళ్ళి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రామతులశమ్మ మరణంతో కృంగిపోవద్దని కృష్ణారెడ్డితో అన్నారు. ఈ సందర్భంగా మంత్రిని చూడగానే కృష్ణారెడ్డి కంట తడి పెట్టగా తుమ్మల ఓదార్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరిని పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మారెళ్ళ లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్లు దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, రాయల రాము, కొమ్మినేని ప్రభాకరరావు, పొట్టేటి జనార్ధనరెడ్డి, మాజీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, పోతురాజు కోటయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సామినేని రామప్పారావు, మల్లీడు వెంకటేశ్వరరావు, మూకర ప్రసాద్, కంచసాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






# గణపతి నవరాత్రుల మండపాలకు ఉచిత విద్యుత్తు...



*సత్తుపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త):*

ప్రతి సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయాలతో ప్రజలు నవరాత్రులు జరుపుకునే వినాయక చవితి ఉత్సవాలకు ప్రభుత్వం విద్యుత్తు ను ఉచితంగా ఉపయోగించుకోవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంతీపి కబురు చెప్పింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ రాష్ట్రచీఫ్ఇంజనీర్ మెమో నెంబర్ 2595 ప్రకారం ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే గణపతి నవరాత్రి ఉత్సవాలు వచ్చే నెల ఆరో తేదీ వరకు 11 రోజులు పాటు ఉత్సవాల మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా ఇవ్వనున్నట్లు ఆ సర్కులర్లో ఆదేశించారు. ప్రభుత్వం 11 రోజులు పాటు గణేష్ ఉత్సవాల మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టణాలు, అయ గ్రామాల వినాయక ఉత్సవ కమిటీ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాల సత్తుపల్లి కి తరలింపు

## - పాఠశాల తరలింపు పై సర్వత్ర ఆక్షేపణ సమస్యలు

*కల్లూరు, ఆగస్టు 24, (ప్రభాతవార్త):*




కల్లూరు లోని గిరిజన ఆశ్రమ పాఠశాల ను సత్తుపల్లి తరలించేందుకు ఐటిడిఏపిఓ రాహుల్ ఆదేశాలు ఇచ్చినట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని విజయలక్ష్మి తెలిపారు. తరలింపుకు అన్ని సిద్ధం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. గత 20 సంవత్సరాల క్రితం కల్లూరు లోని ఎన్ఎస్పి ఆవరణలో సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో పేద గిరిజన విద్యార్థిని లకు విద్యాబోధన కొరకు గిరిజన ఆశ్రమ పాఠశాలను ప్రారంభించారు .ఆనాడు అన్ని సౌకర్యాలు విద్య బోధన పాఠశాల అన్ని సౌకర్యాలను దానిలోని ప్రారంభించి విద్యా బోధన అందిస్తున్నారు. క్రమేపి బాగానే ఉన్నా ఆగస్టు 4 నుంచి ఆ పాఠశాలలో విద్యార్థులు అస్వస్థత అస్వస్థతకు గురయ్యారు. క్రమేపి మొదటిగా సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయగా రెండవసారి వారం రోజుల తర్వాత మళ్లీ అస్వస్థతకు గురికాగా వంట చేసే వారిని బదిలీ చేశారు. సస్పెన్షన్ బదిలీలుకే పరిమితమై పూర్తిస్థాయిలో విచారణ చేయకుండానే మధ్యకాలంలో ఐటీడీఏ పిఓ కల్లూరు సబ్ కలెక్టర్ లు క్షేత్రస్థాయిలో విచారణ చేశారు .అట్టి విచారణలో మౌలిక వసతులు కొరకు 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన తర్వాత మళ్లీ అకస్మాత్తుగా ఆశ్రమ పాఠశాలను కల్లూరు నుంచి సత్తుపల్లికి తరలించేందుకు ఆదేశాలు ఇవ్వడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, కల్లూరు డివిజన్ ప్రజలు, మున్సిపాలిటీ ప్రజలు, విద్యార్థి సంఘాలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఆక్షేపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై తల్లిదండ్రులు తోపాటు విద్యార్థి సంఘాలు పలు రాజకీయ పార్టీలు ఆందోళనకు సిద్ధమవుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ గిరిజన ఆశ్రమ పాఠశాల కల్లూరు నుంచి సత్తుపల్లి కి తరలించడానికి ఒప్పుకోమని ప్రజలు అధికారులకు హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా కల్లూరులో ఉండేటట్టు సాధించుకుంటామని ప్రజల పేర్కొంటున్నారు. ఈ మేరకు ఈ విషయాన్ని ప్రజలకు తెలియడంతో విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తల్లిదండ్రులు ఆందోళన కార్యక్రమానికి సిద్ధమవుతున్నారు. ఆశ్రమ పాఠశాలకు అన్ని హంగులతో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఆశ్చర్యపోయేలా ఆదేశాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తూ ఆందోళనకు సిద్ధమవుతున్నారు.

# ప్రజా కళల పరిరక్షణకు ఉద్యమించండి

నేలకొండపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:



పాశ్చాత్య విష సంస్కృతి వలయంలో నలిగి పోతున్న ప్రజా కళల పరిరక్షణకు ప్రజా కళాకారులు మరో మారు ఉద్యమించాలని ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.వి.రామిరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారము నేలకొండపల్లి లోని రావెళ్ళ సత్యనారాయణ భవనం నందు ప్రజానాట్య మండలి స్థానిక మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే.వి రామిరెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో పెరిగిపోతున్న పాశ్చాత్య విష సంస్కృతి ప్రభావంతో యువత, మహిళలు, విద్యార్థులు పక్కదారి పడుతూ కుటుంబాలు చిన్నా, భిన్నమవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు సైతం పాశ్చాత్య విష సంస్కృతిని ప్రోత్సహిస్తూ సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని ప్రజలు కోల్పోయేలా తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే తత్వాన్ని మేలు కొలిపేలా ప్రజా కళలు సారథ్యం వహించాలని ఆయన అన్నారు. ప్రజా కళాకారులు ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండగా కళారూపాలను రూపొందించి తద్వారా ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. సమాజంలో ప్రజా చైతన్యంలో ప్రముఖ పాత్ర పోషించిన జానపద వృత్తి కళాకారుల పట్ల నేటి పాలకులు వివక్ష చూపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 52 ఏళ్ల నిండిన ప్రతి కళాకారునికి గుర్తింపు కార్డుతో పాటు పింఛను మంజూరి చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కళాకారుల సమస్యల పరిష్కారంలో భాగంగా సెప్టెంబర్ 15న నేలకొండపల్లి నందు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో చేపట్టిన జానపద వృత్తి కళాకారుల మండల స్థాయి సదస్సుకు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజా నాట్యమండలి పాలేరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మారుతి కొండలరావు, నందిగామ కృష్ణ, డివిజన్ నాయకులు దేగల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష,కార్యదర్శులు గాదే వెంకటేశ్వర్లు, కాల్వ కోటేశ్వరరావు, మండల ఇన్చార్జులు కట్టేకోల వెంకన్న, దండా సూర్యనారాయణ, నాయకులు రామయ్య, కే.సుగుణ, పొట్టపింజర ఏసోబు, పోతనబోయిన పెరుమాళ్ళు, సామాల మల్లికార్జునరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు తిప్పేసిన బచ్చోడు రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్.!..

**సభ్యత్వం పేరుతో లక్షల రూపాయలు వసూలు..... డెరైక్టర్లతో కుమ్మక్కు రైతుల సొమ్మును స్వాహా చేసిన చైర్మన్.!..**

**మహిళల ఉచిత గ్యాస్ కనెక్షన్లలోనూ చేతివాటం.!..**

**చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్.!**

తిరుమలాయపాలెం, ఆగస్టు 24 ( ప్రభాత వార్త)




రైతులు ఆర్థికంగా వృద్ధి చెందేందుకు నాబార్డ్ సహకారంతో పోపి(పిఓపిఐ) సాయి స్వచ్ఛంద సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ను నిర్వాహకులు గుట్టు చప్పుడు కాకుండా బోర్డు తిప్పేశారు. 2019 సంవత్సరంలో సుమారుగా 350 మందికి పైగా రైతులను సభ్యులుగా చేర్చి ప్రారంభించిన ఈ కంపెనీ ని నిర్వాహకులు ఐదేళ్లకే మూతబడేలా చేశారు. బచ్చోడు రైతు ఉత్పత్తి దారుల కంపెనీ పేరుతో మండలంలోని బచ్చోడు, బచ్చోడుతండా, రాజారం, హస్నాబాద్, లక్షీ మ్మదేవిపల్లి తండా(బడితండా, జల్లుతండా, ఎర్రతావుర్యా తండా)గ్రామాల్లోని రైతుల నుండి ఒక్కొకరికీ పదమూడొందల రూపాయల చొప్పున సభ్యత్వం పేరుతో రుసుం వసూలు చేసి నాటి ఎమ్మెల్యే చేతుల మీదుగా కంపెనీని అట్టహాసంగా ప్రారంభించారు. కంపెనీ ప్రారంభం ఆరంభంలో అత్యుత్సాహం ప్రదర్శించి రైతుల వద్ద నుండి సభ్యత్వం వసూలు చేసిన నిర్వాహకుల్లో ఒకరిని చైర్మన్ గా తొమ్మిది మందిని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు గా ఎంపిక చేసి, కంపెనీ కార్యనిర్వహణ అధికారి(సిఈఓ)గా ఒకరిని నియమించారు.!!!.. కంచే చేను మేసేలా వ్యవహరించిన తొలి చైర్మన్ బచ్చోడు రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ప్రారంభించిన సమయంలో తొలి చైర్మన్ గా వ్యవహరించిన ఓ వ్యక్తి కంచే చేను మేసే విధంగా వ్యవహరించి, రైతుల సభ్యత్వ సొమ్మును స్వాహా చేశారని కొందరు డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. నిత్యం ప్రజా సేవలో మమేకమై ఉన్నానని, రైతులకి లాభం చేకూరేలా కృషి చేస్తున్నానని కొందరు రైతులకి మాయ మాటలు చెప్పి వసూలు చేసిన సొమ్మును సొంతానికి వాడుకుని రైతులకి కుచ్చు టోపీ పెట్టినట్లు వాపోతున్నారు. ఓ వామపక్ష పార్టీ నాయకునిగా చలామణి అవుతూ నీతి వ్యాక్యాలు చెప్పడంలో ఆరితేరిన సదరు తొలి చైర్మన్ నీతులు చెప్పడం తప్పా, ఆచరణలో అతనికి వర్తించవు అనే విధంగా వ్యవహరించి రైతుల కష్టార్జితాన్ని గుటకాయ స్వాహా చేసినట్లు రైతులు లబోదిబోమంటున్నారు. అదే విధంగా ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు క్రయ విక్రయాలు జరిపే సమయంలో తొలి చైర్మన్ గా వ్యవహరించిన వ్యక్తి కొందరి రైతులకి రశీదులు కూడా ఇవ్వలేదనే అభియోగం రైతులు వ్యక్తం చెస్తున్నారు. ఇదిలా ఉండగా గతంలో కేంద్రం ప్రభుత్వం కొందరి మహిళలకు కాకరవాయి గ్రామంలోని సుభద్రత గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఉచిత కనెక్షన్లు ఇప్పించడంలో కూడా చేతి వాటం ప్రదర్శించి బాధితుల అందరి నుండి సుమారుగా లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేసి చేతివాటం ప్రదర్శించి అభాసు పాలైన విషయం తెలిసిందే. రైతులను నిలువునా ముంచిన తొలి చైర్మన్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, తమ నగదును తిరిగి ఇప్పించాలని

# సమస్యల సాధనకై ఉద్యమించాలి : రావెళ్ల సీతారామయ్య పిలుపు

నడిగూడెం, ఆగస్టు 24, ప్రభాతవార్త:



రిటైర్డ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీతో కలిసి ఉద్యమ కార్యాచరణ రూపొందించి ఉద్య మిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా పి. ఆర్. సి. అమలు చేయలేదని, ఇప్పటికీ ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని, విశ్రాంత ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశానికి అతిథులుగా హాజరైన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తమ సంఘం రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు మాట్లాడుతూ తమ సంఘం విశ్రాంత ఉద్యోగుల సమస్యల కోసం మాత్రమే కాక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతుందని వివరించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖకు 2025-28 నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బండారు నాగేశ్వరరావు, అధ్యక్షులుగా ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శిగా ఎల్ బాలాజీ, కోశాధికారిగా ఎండిఇబ్రహీం, అసోసియేట్ అధ్యక్షులుగా అలుగుబల్లి అప్పారెడ్డి, ఉపాధ్యక్షులుగా తూము వెంకటేశ్వరరావు, చిలకల స్వరాజ్యం, జాయింట్ సెక్రెటరీగా వేపూరి రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా దున్న అంజయ్య, ప్రచార కార్యదర్శిగా గుండు అనంతరాములు, జిల్లా కౌన్సిలర్ లు గా రాంపల్లి వెంకటేశ్వర్లు, పందిటి విజయమ్మ, మామిడి నరసింహారావు ఎన్నికైనారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారిగా నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి కే విద్యాసాగర్ రావు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు గడ్డం నరసయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం మునగాల మండల శాఖ అధ్యక్షులు శాఖమూరి అప్పారావు, కార్యదర్శి కే సంజీవరావు పాల్గొని ప్రసంగించారు.




## జీళ్లచెరువు ఊరచెరువు గండి పూడ్చివేత

కూసుమంచి, ఆగస్టు 24 (ప్రభాతవార్త)



: కూసుమంచి మండలం, జీళ్లచెరువు గ్రామంలోని ఊర చెరువు అలుగు వద్ద ఏర్పడిన గండిని ఇరిగేషన్ అధికారులు ఆదివారం పూడ్చివేశారు. గ్రామంలో గత పది రోజులుగా భారీ వర్షాలు వరదల నేపథ్యంలో అలుగుకు వరద వచ్చి పొంగిపోర్లుతున్న నేపథ్యంలో కట్ట తెగకుండ అలుగు



ప్రాంతంలో జేసీబీ సహాయంతో కొంత గండిని ఏర్పాటు చేశారు. వరద ఉధృతి కారణంగా గండి పెద్దగా ఏర్పాటు కావడంతో పదిరోజూలుగా జీళ్లచెరువు చేగొమ్మ రహదారి నుంచి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు, రైతులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగేషన్, పంచాయతీ అధికారులతో మాట్లాడారు. తక్షణమే స్పందించిన ఇరిగేషన్ ఈఈ రమేష్ రెడ్డి, ఏఈ శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్ టిప్పర్లతో మట్టి పోసి జేసీబీ సహాయంతో పూడ్చివేశారు. దీంతో ప్రయాణికులు, రైతులు, ప్రజలు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు

## సీతారామచంద్ర స్వామికి వెండి ఆభరణాలు బహుకరణ

అనంతగిరి ,ఆగష్టు 24 ,ప్రభాతవార్త:

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఎన్నారై రామినేని వెంకటేశ్వరరావు, శ్రీలక్ష్మి దంపతులు శ్రీ సీతారామచంద్ర స్వామికి, దాసాంజనేయ స్వామికి వెండి తుమలపాకుల దండను బహుకరించారు. ఈ సందర్భంగా వెండి పాదుకలు, తమలపాకుల తోరణ మాలను మేళ తాళాలు, సన్నాయి, వాయిద్యాలతో, భక్తుల భజన కీర్తనలతో. ఊరేగింపుగా వెండి ఆభరణాలను స్వామివారికి బహుకరించారు. అనంతరం స్వామివారికి నూతన పట్టు వస్త్రాలంకరణ హోమం అర్చకులు నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ డా. ముత్తినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగరీక్ష లండన్లో స్థిరపడిన రామినేని వెంకటేశ్వరరావు ఎకరం పంటను శ్రీరామ చంద్రుడి ఆలయానికి అంజేయడంతో పాటు, పాఠశాల నిర్మాణం కొరకు 15 గుంటల భూమిని, వెండి ఆభరణాలు బహుకరించడం అభినందనీయమన్నారు. సొంత గ్రామానికి అనేక సేవలను అందజేస్తూ నేటి తరానికి ఆదర్శప్రాయుడిగా లండన్ వెంకటేశ్వరరావు నిలవడం సంతోషకరమైనదని తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి శిష్యులు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ సుఖసంతోషాలతో ఉండాలని కాంక్షించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలే ప్రతిష్టించాలి

నడిగూడెం, ఆగస్టు 24, ప్రభాతవార్త:

ఈనెల 27 నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నందున మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని సూచిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులు, రసాయనాలతో తయారుచేసిన ప్రతిమలను ప్రతిష్టించి పోషిస్తే నిమజ్జనం సందర్భంగా చెరువులు, జలాశయాల్లో వినాయక విగ్రహాలను విడిచిపెడితే నీరు కలుషితం అవుతుంది. అదేవిధంగా చేపలు తదితర జీవరాశులకు ఇబ్బంది కలుగుతుంది. ఈ క్రమంలోనే మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడు తున్నారు. ఈ మేరకు గ్రామాలలో ప్రజలను చైతన్య పరుస్తున్నారు.



## తుమ్మల చెరువును కాపాడండి

### తూముల షట్టర్ రిపేరు తెరుచుకోని తూములు

**అశ్వాపురం,ప్రభాతవార్త,ఆగస్టు24**

మండలంలో సుప్రసిద్ధ సాగునీటి వనరువైన కాకతీయుల కాలం నాటి తుమ్మలచెరువుకు వర్షాధారంతో 17 అడుగుల నీళ్లు వచ్చినాక చెరువు ఆయకట్టు రైతులు ఇక పంటలు పూర్తిగా పండుతాయని ఆనందం వ్యక్త పరుస్తున్న సమయంలో తుమ్మల చెరువు ప్రధాన తూము దగ్గర వున్న షట్టర్ రిపేరై షట్టర్ తెరుచుకోవట్లేదు.ఇటీవల కురుస్తున్న వర్షాలకు పొలాలకు చెరువు నీళ్లు అవసరం లేకుండా వుండటంతో ఆయకట్టు రైతులు షట్టర్ ను దించి తూములు కట్టేసినారు.గత మూడు నాలుగు రోజులుగా వర్షాలు లేకపోవటంతో తిరిగి తూములు ఓపెన్ చేద్దామనుకుని కొంత మేరకు ఓపెన్ చేయగానే షట్టర్ లేవకుండా ఆగిపోయింది.ఈ సమయంలో చెరువులో నీళ్లు 15 అడుగుల మేర ఉండటం,షట్టర్ కొంత మేరకు లేచి సుమారు ఒక ఇరవై ఇంజన్ల నీళ్ళు బయటకు ప్రవహించడంతో ఆ నీళ్లలో దిగి రిపేర్ చేయటం చాలా కష్టసాధ్యమైన పనైపోయింది.ఈ సమయంలో పంటపొలాలకు దాదాపు అధికారిక లెక్కల ప్రకారమే 4500 ఎకరాల ఆయకట్టు రైతుల పంటపొలాలకు నీళ్లు అవసరమై ఉండటంతో రైతులు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. ప్రతీ సీజన్ కు ముందు షట్టర్ లు సరిచూసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని,ఈ రకంగా చెరువులను పట్టించుకోకపోవటం ,పర్యవేక్షణా లోపంతో ఈ పరిస్థితి దాపురించిందని రైతులు వాపోతున్నారు.గతంలో చెరువు మరమ్మత్తులకు సుమారు ఏడు కోట్ల ఎనభై లక్షలు మంజూరు అయ్యాయని,అవి అరకొర గానే ఉండటంతో పాత షట్టర్ నే తిరిగి నిర్మించడంతో ఆది ఇప్పుడు సమస్యగా మారిందని ప్రభుత్వం సీతారామ నీళ్లు తుమ్మలచెరువు కి ఇచ్చిన రోజు దేవుడు ఎరుగు గాని ముందు యుద్ధ ప్రాతిపదికన మెయిన్ తూము షట్టర్ రిపేరు చేయాలని,వర్షాధారిత చెరువులపై ప్రభుత్వం లష్కర్ లను ఏర్పాటు చేసి పర్యవేక్షి ంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## ప్రభుత్వం పెన్షన్లను తక్షణమే పెంచాలి

**చింతకాని ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు భాగంగా పెన్షన్లు తక్షణమే పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీందర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలో నేరడ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కోట శంకర్‌రావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ...పెన్షన్‌లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న హైదరాబాదులో నిర్వహించబోయే మహాగర్జనలో భాగంగా ఈ నెల 30న బోనకల్లులో పెన్షన్ దారుల సన్నాక సదస్సు ను నిర్వహించడం జరుగుతుందని అర్హులైన పెన్షన్దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్రా ఉపేంద్రరావు, మండల ప్రధాన కార్యదర్శి కుక్కల దిలీప్, గ్రామ ప్రధాన కార్యదర్శి పెరిక ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకపుడి రాములు, కనకపుడి శంకర్రావు, కోటా రవి, కోట శివాజీ, కనకపుడి శివకృష్ణ, కనకపూడి మహేష్, తదితర వృద్ధులు వికలాంగులు పాల్గొన్నారు.



# గోదావరి వద్ద బురదమయమైన స్నానఘట్టాల ఘాట్

**-యుద్ధప్రాతిపదికన శుభ్రం చేస్తున్న పంచాయతీ యంత్రాంగం**

**-ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న సబ్‌కలెక్టర్**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ఇటీవల వచ్చిన గోదావరి వరదల కారణంగా గోదావరి నదీ తీరప్రాంతంలో గల స్నానఘట్టాల ఘాట్ వద్ద అడుగున్న మేర ఒండ్రు చేరి బురదమయం అయ్యింది. భక్తులు గోదావరి పుణ్యస్నానాలకు వెళ్ళలంటే జారుతున్న క్రమంలో పంచాయతీ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన శుభ్రం చేస్తున్నారు. సుమారు 6 నుంచి 10 మంది స్కావెంజర్‌లు షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే గోదావరి నదీ తీరప్రాంతం అయిన కళ్యాణకట్టఘాట్, స్నాన ఘట్టాల ఘాట్‌లను శుభ్రం చేశారు. ఈ ప్రక్రియను భద్రాచలం నూతన సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండగా పంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. సకాలంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా స్నానఘట్టాలు ఘాట్, కళ్యాణకట్ట ఘాట్‌లను శుభ్రపరిచడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







# భారీగా మావోయిస్టుల డంప్ స్వాధీనం

**చర్ల, ప్రభాతవార్త :**

నక్సల్ నిర్మూలన ప్రచారంలో భాగంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలోని క్యాంప్ మెటగూడ ప్రాంతంలోని కోయిమెంట కొండ గ్రామంలో నక్సలైట్లు దాచిపెట్టిన పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు మరియు ఇనుప పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. సీనియర్ అధికారుల ఆదేశాల మేరకు, 203 కోబ్రా కార్ప్స్, 241 బస్తర్ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ జిల్లా దళాల సంయుక్త బృందం నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కోసం ఎరాపల్లి, కోయిమెంట, దరేలి, బోటెలంక, మార్కన్‌గూడ మరియు చుట్టుపక్కల ఉన్న అటవీకొండలకు బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో, కోయిమెంట అటవీకొండలో నక్సలైట్లు దాచిపెట్టిన డంప్ మెటీరియల్ కనుగొన్నారు. దానిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న మెటీరియల్‌లో దేశీయంగా తయారు చేసిన రైఫిల్స్, తీబిలి లాంచర్లు, పేలుడు పరికరాలు, పెద్ద సంఖ్యలో ఇనుప క్లాంప్‌లు మరియు ఇనుప ప్లేట్లు ఉన్నాయని, సైనికులకు హాని కలిగించడానికి నక్సలైట్లు ఈ పదార్థాలను ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నారని, అయితే సకాలంలో దానిని స్వాధీనం చేసుకోవడం ద్వారా వారి కుట్రను భగ్నం చేశారని భద్రతా దళాలు వెల్లడించారు.దేశీయంగా తయారు చేసిన రైఫిల్, బిజిఎల్ లాంచర్, బిజిఎల్ లాంచర్ బారెల్, విరిగిన యుఎవి నేత్రా ప్రొపెల్లర్, ఎలక్ట్రిక్ హోల్డర్ వెల్డింగ్, బెంచ్ వైస్, స్టీల్ పైపు, ఇనుప రాడ్, ఇనుప బేస్ ప్లేట్, పోల్ యాంగ్లర్, ఇనుప క్లాంప్, గ్రౌండ్ సపోర్టర్, ఇనుప క్లాంప్‌లు, ఇనుప క్లాంప్‌లు, ఇనుప టిటైప్ క్లాంప్‌లు, బ్లాక్ యూనిఫాం, మందుగుండు సామగ్రి పర్సు, విరిగిన ఇన్వర్టర్ బ్యాటరీ కేసింగ్, ఎలక్ట్రిక్ వైర్, ఎలక్ట్రిక్ ఎక్స్‌టెన్షన్ బోర్డును స్వాధీనం చేసుకున్నారు.ఆపరేషన్ తర్వాత, జవాన్లందరూ సురక్షితంగా శిబిరానికి తిరిగి వచ్చారని, నక్సలైట్ల డిజైన్లను మూలాల్లోనే తుడిచిపెట్టడానికి భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆపరేషన్లు కొనసాగుతాయని భద్రతా దళాలు తెలిపారు.

# ప్రమాదకరంగా కరెంట్ తీగలు

**ఇండ్లపై వేలాడుతున్న హైటెన్షన్ తీగలు**

**చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు**

**పట్టించుకోవడం లేదంటూ**

**బాధితుల ఆవేదన**

**చింతకాని ప్రభాతవార్త**

విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయనే వార్తలు, సంఘటనలు రాష్ట్రంలో తరచుగా చోటు చేసుకుంటున్నాయి. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వంటి నాయకులు ఈ సమస్యపై అధికారులను అప్రమత్తం చేసి, ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను సవరించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలో నేరడ గ్రామంలో నేరడ నుండి లచ్చగూడెం వెళ్లే దారిలో కరెంటు తీగలు ప్రమాదకరంగా తయారయ్యాయి. భవనంపైన ఉన్న మెయిన్ లైన్ కిందకు వాలిపోయి వర్షం, గాలి వచ్చినప్పుడు ఒకదానికొకటి తగులుతూ ఉండటంతో విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉందని కాలనీ వాసులు ఆందోళన చెందుతు న్నారు. ఇండ్ల పైన కరెంట్ తీగలు యమపాశాల్ల వేలాడుతున్నా విద్యుత్ అధికారులు చోద్యం చూస్తున్నారంటూ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఎన్నో సార్లు విద్యుత్ అధికారులకు చెప్పినా వారు స్పందించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి భవనం పై ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంట్ తీగలను సవరించి విద్యుత్ ప్రమాదం నుండి కాపాడాలని కోరుతున్నారు.



